ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

భద్రాద్రి కొత్తగూడెం

16

మంగళవారం 2 జనవరి 2018

సోమవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 32 । కనిష్ఠం 17





బీటీపీఎస్ పైలాన్

ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందిన సాయికిరణ్(ఫైల్)

ప్రాణాలు పోతున్నాయ్!

- బీటీపీఎస్‌లో వరుస ప్రమాదాలు..
- మృత్యువాతపడుతున్న కార్మికులు
- రక్షణ చర్యలు పట్టని జెన్కో, బీహెచ్‌ఈఎల్

బీటీపీఎస్‌లో వరుస ప్రమాదాలు కలకలం రేపుతున్నాయి. జెన్కో, బీహెచ్‌ఈఎల్ రక్షణ చర్యలు పాటించకపోవడంతో కార్మికుల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయి. ఇప్పటికే మూడు ఘటనలు జరగగా.. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహిస్తుండటం.. కనీస సౌకర్యాలు కల్పించకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయనే ఆరోపణలున్నాయి.

- మణుగూరు రూరల్

14

విషాదయాత్ర

- విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి
- మరొకరి పరిస్థితి విషమం
- అశ్వారావుపేట ముత్యాలమ్మ ఆలయం వద్ద ఘటన

6



మోడే సందీప్



విద్యుత్ విజయం

- వ్యవసాయానికి కొత్త వెలుగు
- నిరంతర విధానంతో రైతుల ఖుషీ
- రబీ సాగు పెరిగే అవకాశం

అన్నదాతల విద్యుత్ కష్టాలు ఇక తీరినట్టే. విద్యుత్ లేక పంటలు ఎండే పరిస్థితి ఉండదు. ఎండిన పంటలను తగులబెట్టుకునే దుస్థితి ఇక ఉండదు. కరెంటు వచ్చిందని అర్ధరాత్రి పొలానికి పరుగులు తీయాల్సిన అవసరం లేదు. అర్ధరాత్రి పొలంలోనే విద్యుత్ షాకులు, పాముకాట్లతో రైతులు మరణించే సంఘటనలు ఇక ఉండవు. మొత్తంగా విద్యుత్ కోసం అన్నదాతలకు ఎదురు చూపులు ఇక ఉండవు. నిరంతర విద్యుత్ సరఫరాతో వ్యవసాయ రంగంలో కొత్త వెలుగు ప్రారంభమైంది. ఇందుకోసం ఉమ్మడి జిల్లాలో రూ.24 కోట్లతో ఎనిమిది సబ్‌స్టేషన్లను నిర్మించారు. లైన్లను ఆధునికీకరిస్తున్నారు. కాగా ఖమ్మం 89,018, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 34,522 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

-ఆంధ్రజ్యోతి కొత్తగూడెం/ ఖమ్మం కమాన్‌బజార్

సెంటర్‌స్ప్రెడ్‌లో

నయా సాల్‌కా జోష్

- జోరుగా మద్యం విక్రయాలు
- గత ఏడాది మీద 20 శాతం పెరుగుదల
- అదే దారిలో మాంసం.. తినుబండారాలు
- రెండు రోజుల్లో రూ.5 కోట్లు ఖర్చు చేసిన జిల్లావాసులు



జూలూరుపాడులో కేరింతలు కొడుతున్న యువత

కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. మద్యం మొదలుకుని కేక్‌ల వరకు అమ్మకాలు జోరుగా సాగాయి. ఆది, సోమవారాల్లో జిల్లావాసులు ఏకంగా రూ.ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఇందులో సింహభాగం మద్యానిదే కావడం గమనార్హం. గతేడాదితో పోలిస్తే మందు విక్రయాల్లో 20 శాతం పెరుగుదల నమోదైందని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు.

- భద్రాచలం

14

సన్నం బియ్యం వండ.. లావుండ

- రేషన్ బియ్యం రీ-సైక్లింగ్
- వాటినే సన్నాలుగా విక్రయిస్తున్న వ్యాపారులు
- మోసపోతున్న వినియోగదారులు



ఖరీదు ఎక్కువైనా సరే కొనాలనిపించేలా మురిపించే సన్నబియ్యం.. వండగానే మెత్తగా, ముద్దలు ముద్దలుగా అవుతోందా? రుచీపచీలేకుండా ఉంటోందా? అయితే.. మీరు కొనుగోలు చేసింది సన్నబియ్యం కాని సన్న బియ్యం! ఇదేదో కొత్తరకం బియ్యమేమీ కాదు.. మనకు బాగా తెలిసిన దొడ్డు బియ్యమే! ఆ బియ్యాన్నే చక్కగా పాలిష్ చేసి సన్నబియ్యంగా మార్చుతున్నారు. చక్కని బ్రాండ్ నేమ్ ఏదో పెట్టి.. బహిరంగ మార్కెట్‌లో రిటైల్‌గా వినియోగదారులకు అంటగడుతున్నారు. తద్వారా భారీగా సొమ్ముచేసుకుంటున్నారు.

-భద్రాచలం

14

55 ఏళ్ల తర్వాత ప్రీమియం పెంచరు..

బోనకల్, జనవరి 1: జీవో 36, తేదీ. 5-3-2016ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 55సంవత్సరాల తరువాత ఏపీజీఎల్ఐ ప్రీమియం పెంచడం కుదరదు. బాండ్ కూడా ఇవ్వడానికి నిబంధనలు అంగీకరించవు. అర్ధజీతపు సెలవు కాలానికి హెచ్ఆర్ఏ ఆరునెలల వరకు పూర్తిగా చెల్లించాలి. విద్యాశాఖ ఉత్తర్వులు మెమో 7679, తేదీ. 14-9-2010 ప్రకారం తల్లి పేరు కూడా అడ్మిషన్ రిజిస్టర్‌లో తప్పక రాయాలి. 24సంవత్సరాల స్కేల్ పొందిన తరువాత ఉద్యోగోన్నత తీసుకున్న పక్షంలో ఎఫ్ఆర్-22బీ ప్రకారం వేతనాన్ని అధికారులు నిర్ణయిస్తారు. ఒక ఉద్యోగి తాను పొందుతున్న వేతన స్కేలు గరిష్ఠానికి చేరిన తరువాత ఇంకా సర్వీసులో ఉంచి ఇంక్రిమెంట్లు మంజూరు చేయవలసి ఉన్నపుడు స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తారు. 2015 పే రివిజన్ కమిటీ(పీఆర్‌సీ) లో ఐదు స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లకు అవకాశం కల్పించారు.



గుంటుమల్లన్న వెండి వాకిలి ప్రారంభం

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 1: ఖమ్మం నగరంలోని ట్రంక్‌రోడ్డులో గల శ్రీ భ్రమరాంభ సమేత గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సహకారంతో రూ.12 లక్షలతో ఏర్పాటుచేసిన వెండి వాకిలిని సోమవారం ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం సుమారు రూ. ఎనిమిది లక్షలతో నిర్మించిన అన్నదానం(భోజనశాల)ను ఎమ్మెల్యే ప్రారంభించి బీదలకు అన్నదానం ప్రారంభించారు. ప్రతీ సోమవారం బీదలు 100 మందికి అన్నదానం ఇక నుంచి జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ, కృష్ణ శర్మ ఆశీర్వచనం పలికారు. ఆలయ చైర్మన్ ఆకుల సతీష్, ధర్మకర్తలు రామారావు, సదాశివరావు, సభ్యులు ఈవో జగన్మోహన్‌రావు, సిబ్బంది తోటకూర వెంకటేశ్వర్లు, వివిధ ఆలయాల చైర్మన్‌లు, భక్తులు, దాతలు పాల్గొన్నారు.


వెండి వాకిలిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అజయ్

గుండెలనిండా దేశభక్తి

కలగడ్డ ప్రసాదరావు, డీజీఎం యూజీ మైన్స్(కార్పొరేట్)

● కొత్తగూడెం



'నాన్న ఆర్మీలో పనిచేయడంతో మా కుటుంబంలో జాతీయ భావాలెక్కువగా ఉండేవి. ప్రతీ జాతీయ పండుగను జెండా ఎగురవేసి ఘనంగా జరిపేవాళ్లం. జెండా ఎగురుతుంటే ఎంతో గర్వంగా అనిపిస్తుంది. నాన్న నేర్పిన క్రమశిక్షణతో పద్ధతిగా పెరిగా..' అని వివరించారు కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ డీజీఎం యూజీమైన్స్ కలగడ్డ ప్రసాదరావు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ ముచ్చట ఆయన మాటల్లోనే..

సాగర్ మాకు దగ్గరే..

మా సొంతూరు నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ హిల్‌కాలనీ. అక్కడే ఇంటర్ వరకు చదివా. 1983-87 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ జేఎన్‌టీయూలో బీటెక్ ఈసీఈ బ్రాంచ్‌లో చేరాను. స్నేహితులతో కలిసి హాలిడేస్‌లో సాగర్ డ్యాంపై తిరిగిన రోజులు ఇంకా గుర్తున్నాయి.

చదువైన వెంటనే ఉద్యోగం...

ఇంజనీరింగ్ పూర్తి చేసిన రెండు సంవత్సరాల వ్యవధిలోనే నాకు ఉద్యోగం వచ్చింది. 1989 జూన్ నెలలో సింగరేణి సంస్థలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగంలో చేరా. మొదట మణుగూరు ఓపెన్‌కాస్టు-1లో విధులు నిర్వహించా. కొంతకాలం తర్వాత కొత్తగూడెం మైన్స్ ఏరియాలోని పద్మావతి ఖని పీవీ-5, వీకే 7షాప్ట గనుల్లో ఇంజనీరుగా పని చేశాను. అనంతరం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరుగా డిప్యూటి సూపరింటెండెంట్ ఇంజనీరుగా ప్రమోషన్లు పొందుతూ సింగరేణి హెడ్డాఫీస్‌లో (ఈఅండ్ఎం విభాగంలో) పని చేశా. సూపరింటెండెంట్ ఇంజనీరుగా ప్రమోషన్ పొందాక మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాల్లో పని చేశా.

కుటుంబ నేపథ్యం

నాన్నగారు కే. ఎనిమయ్య ఆర్మీజవానుగా పనిచేశారు. అమ్మ పుల్లమ్మ గృహిణి. నాసతీమణి నయోమీ. మాకు ఇద్దరు ఆడ పిల్లలు. పెద్దమ్మాయి శ్రేయ, బీటెక్ ఫైనల్ ఇయర్, చిన్న అమ్మాయి బీటెక్ ఫస్ట్ ఇయర్.

కార్మికులకు సందేశం..

సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టంగా భావించాలి. సంస్థను కాపాడుకోవడానికి శ్రమించాలి. విద్యుత్‌ను ఆదా చేయడం ద్వారా సింగరేణి అభివృద్ధికి చేయూతనివ్వాలి.

విద్యుత్ పొదుపు ఎంతో ప్రధానం

అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్లు బంద్ చేయడం చాలా ముఖ్యం. ఈ పద్ధతి పాటిస్తే సింగరేణి కార్మికులు, ఇతరులు ఎంతో ప్రయోజనం పొందుతారు.

నిరుద్యోగులకు బాసట

- పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా శిక్షణ
- నైపుణ్యాన్ని పెంపొందిస్తున్న బీసీ స్టడీ సర్కిల్
- మధ్యాహ్న భోజనం, బయోమెట్రిక్ హాజరు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 1: నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తూ వారికి బాసటగా నిలుస్తోంది బీసీ స్టడీ సర్కిల్. ప్రైవేటుశిక్షణ సంస్థల్లో డబ్బులు పెట్టి శిక్షణ తీసుకోలేని ఆర్థికంగా వెనుకబడిన వారికి ఆయా అంశాల్లో శిక్షణ ఇస్తూ వారిలో నైపుణ్యాన్ని పెంపొందిస్తోంది. సాయంత్రం టీ, స్నాక్స్, మధ్యాహ్నం భోజనం అందిస్తూ నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ ఇస్తుంది. రాష్ట్రప్రభుత్వం తెలంగాణ టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేసన్ జారీ చేసింది. ఇందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు.

బీసీ స్టడీ సర్కిల్ గురించి కాసింత

బీసీ స్టడీ సర్కిల్ 2016లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 'ఏపీ స్టడీ సర్కిల్ ఫర్ బిసేస్' పేరిట రాష్ట్రవ్యాప్తంగా 10 అధ్యయన కేంద్రాలు ఏర్పాటుచేశారు. అందులో ఒకటి ఖమ్మం నగరంలో ఉంది. అప్పటి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే వివిధ పోటీ ప్రవేశ, ఉద్యోగ పరీక్షలకు ఇక్కడ ఉచిత శిక్షణ ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఈ స్టడీసర్కిల్ పేరును తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్‌గా పేరు మార్చింది. ప్రస్తుతం ఖమ్మంలోని బైపాస్‌రోడ్డు, ఎన్‌టీఆర్ మార్గ్‌లో ఉంది.

బయోమెట్రిక్ హాజరు

అపోహలకు, అనుమానాలకు తావు లేకుండా బీసీ స్టడీసర్కిల్‌లో రాష్ట్రప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. అభ్యర్థి ఉదయం 9.30 గంటలలోపు సాయంత్రం ఐదు గంటలకు బయోమెట్రిక్‌కు వేలిముద్రలు హాజరుకు ఇవ్వాల్సి ఉంటుంది. అభ్యర్థుల హాజరు నేరుగా ఉన్నతాధికారులకే వెళ్లడంతో ఎలాంటి అపోహలకు తావు లేకుండా ఉంటుంది. కానిస్టేబుల్, ఫారెస్ట్, బ్యాంకు, వీఆర్వో, వీఆర్ఏ, గ్రూపు-డీలో శిక్షణ ఇచ్చింది. తాజాగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కు, ఎస్జీటీ ఉచిత శిక్షణను రెండు నెలలపాటు అందిస్తున్నారు. శిక్షణ పొందుతున్న నిరుద్యోగ అభ్యర్థుల్ని 'ఆంధ్రజ్యోతి' పలకరించింది..

నాణ్యమైన శిక్షణ ఇవ్వడమే లక్ష్యం
- జి. శ్రీలత, డైరెక్టర్, బీసీ స్టడీసర్కిల్ ఖమ్మం



పోటీ పరీక్షలకు అందించే ఉచిత శిక్షణ నిరంతరం కొనసాగుతుంది. నిరుద్యోగ బీసీ యువతకు మెరుగైన శిక్షణ ఇవ్వడం కోసం స్టడీ సర్కిల్ కృషిచేస్తుంది. ప్రస్తుతం తెలంగాణ టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కు శిక్షణ సాగుతుంది. డిసెంబరు 1న ప్రారంభించారు. నిపుణులైన అధ్యాపకులతో ఫిబ్రవరి 24 వరకు ఈ శిక్షణ ఉంటుంది.


తరగతి గదిలో అభ్యర్థులు

శిక్షణ చాలా బాగుంది



బీసీ స్టడీసర్కిల్‌లో ఉచిత శిక్షణ బాగుంది. 2012లో డీఎస్సీ రాశాను. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడంతో ఎంపికై శిక్షణకు వచ్చాను. వేల రూపాయలు ఖర్చు లేకుండా ఉచిత శిక్షణ ఇవ్వడం వరంగా భావిస్తున్నాను.

- కృష్ణవేణి, చెన్నూరు

వారాంతపు పరీక్షలు పెడుతున్నారు



కేవలం శిక్షణ ఇచ్చి వదిలేయడం లేదు. వారం వారం జబ్లింగ్ విధానంలో పరీక్షలు పెడుతున్నారు. దీనివల్ల మా నాలెడ్జ్, సబ్జెక్టు ఎంతవరకు వచ్చిందో తెలుస్తుంది. ఈ విధానం ప్రైవేటు సెంటర్స్ కన్నా బాగుంది.

- ఎస్‌కే. జానీ, జింకలగూడెం :

మా అభిప్రాయాలు తీసుకుంటున్నారు



మాకు శిక్షణ ఇచ్చే అధ్యాపకులు ఎలా బోధిస్తున్నారో డైరెక్టర్ మా అభిప్రాయాలు తీసుకుంటున్నారు. ఫ్యాకల్టీ బాగా లేకుంటే, అర్థం కాకున్నా మారుస్తున్నారు. అందరూ బోధన బాగుందని చెబితేనే శిక్షణ అధ్యాపకులచే ఇప్పిస్తున్నారు.

- సాధన, మాధాపురం

మా పిన్న క్వాలిఫై అయింది



మా పిన్ని గ్రూప్స్‌లో శిక్షణ పొంది ప్రిలిమినరీలో క్వాలిఫై అయింది. ఉచిత శిక్షణ బాగుందని, ఖర్చు లేకుండా ఉపాధ్యాయ శిక్షణ పొందవచ్చని చేశాను. మధ్యాహ్న భోజనం అందించడం వల్ల ఉదయాన్నే దూరమైన రాగలుగుతున్నాను.

- ఎస్‌కే. ఖాజా మొయినుద్దీన్ (మధిర)

సులువైన పద్ధతిలో బోధన



బీసీ స్టడీ సర్కిల్‌లో సులువైన పద్ధతిలో బోధిస్తున్నారు. శిక్షణ కోసం ఇక్కడే ఉంటున్నాను. కోచింగ్ సెంటర్‌లో బోధన కన్నా చాలా బాగుంది. సులువైన పద్దతిలో బోధించడం వల్ల చెప్పిన విషయాలను గుర్తుంచుకోగలుగుతున్నాం.

- పవన్, మణుగూరు

సమయం సద్వినియోగం



గతంలో అవనిగడ్డలో శిక్షణ పొందాను. స్నేహితురాలితో వచ్చి శిక్షణలో చేరాను. చిన్న పిల్లలకు ఎంత అర్థమయ్యేలా బోధిస్తారో అలాగే బోధిస్తున్నారు. ఉచిత శిక్షణ అంటే పట్టించుకోరు అనుకున్నాను. అభ్యర్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

- బి. చైతన్య, ఖమ్మం

మెటీరియల్ అందిస్తున్నారు



శిక్షణలో మెటీరియల్‌ను కూడా ఉచితంగా అందిస్తున్నారు. దీనివల్ల ఏమైనా అంశాలు తిరిగి చదువుకునే అవకాశం ఉంటుంది. ఫ్యాకల్టీ ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ శిక్షణతో ఈ సారి ఉద్యోగం సాధిస్తాననే నమ్మకం ఏర్పడింది.

- సామ్రాజ్యం, మణుగూరు

ఇంగ్లీష్‌మీడియం చదివా



ఇంగ్లీష్‌మీడియం చదివాను. కానీ శిక్షణ తెలుగు మీడియంలో ఉన్నా అర్థమయ్యేలా బోధన ఉంది. దీనివల్ల మీడియం సమస్య పోయింది. మొదట్లో భయం అన్పించినా అధ్యాపకుల బోధన, కేంద్రం నిర్వాహకుల కేర్ వల్ల శిక్షణ హ్యాపీగా ఉంది.

- సామ్రాజ్యం, మణుగూరు

ఉచిత శిక్షణకు ఎదురుచూశా



మాది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం. టీచర్ కావాలన్న ఆలోచన, ఉచిత శిక్షణ ఇస్తే బాగుండునని ఎదురుచూస్తుండగా పేపర్‌లో బీసీ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణ ప్రకటన వచ్చింది. లేని నాలాంటివారికి ఇది ఒక వరంగా భావిస్తున్నాను.

- సీహెచ్ కోటయ్య, సుద్దేపల్లి

నేటి నుంచి 'ఈ-పాస్' విధానం

ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలకు

చెక్ పెట్టేలా ప్రణాళిక

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి1: జిల్లాలో మంగళవారం నుంచి ఈ-పాస్ విధానం అమలు జరగనున్నది.ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలకు చరమగీతం పాడుతూ... లబ్ధిదారులకు ఖచ్చిత తూకంతో నేరుగా నిత్యావసరాలు చేరాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈవిధానాన్ని ప్రవేశా ఎట్టింది. జిల్లాలో 442 రేషన్‌షాపుల్లో నెలకు సుమారు 50వేల టన్నుల బియ్యం, 175 టన్నుల పంచదార,2.87లక్షల లీటర్ల కిరోసిన్‌ను లబ్ధిదార్లకు ప్రభుత్వం రాయితీపై సరఫరా చేస్తోంది. గతంలో చౌక దుకాణాల్లో అక్రమాలు చోటుచేసుకున్న నేపథ్యంలో వాటిని రూపుమాపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ-పాస్ విధానాన్ని అమలు చేస్తోంది. ఈ విధానంతో ఎవరి సరుకు వారికి నేరుగా చేరడంతోపాటు, తూకంలో ఎలాంటి లోటుపాట్లు ఉండవు. ఒయాసిస్ కంపెనీ ఈ మిషన్లు సరఫరా చేశారు. వారు మిషన్‌ల వినియోగంలో అవాంతరాలనుతొలగించనున్నారు. అంతేగాకుండా అసలు సిగ్నల్‌లేని గ్రామాల్లో నాలుగైదు రోజులు పరిశీలించి అనంతరం ఓటర్లు ఏర్పాటు చేస్తారు. అప్పటికీ సిగ్నల్స్ అందకపోతే ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు. వారి ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోనున్నారు. ఈ విధానంలో ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక దుకాణం వరకు సరఫరా అయ్యే సరుకుల్లో తూకంలో తేడా లేకుండా ఉంటుంది. దాంతోపాటు దుకాణ దారుడి నుంచి లబ్ధిదారుడికి అందించే సరుకుకు సరైన తూకం వర్తిస్తుంది. కుటుంబంలోని ఏ వ్యక్తి వెళ్లినా... ఆ వ్యక్తి వేలిముద్రతో ఈ-పాస్‌మిషన్ ఆమోదిస్తుంది. ఇతరులు వెళ్లి సరుకు తీసుకునేందుకు ప్రయత్నిస్తే మిషన్ నిరాకరిస్తుంది.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటమాడుతోంది

రాష్ట్రంలో ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ రామకృష్ణ



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ

కొత్తగూడెంఅర్బన్, జనవరి 1: అధికారం చేపట్టి మూడున్నరేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటమాడుతోందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శివ రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉద్యోగాల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్ర సోమవారం కొత్తగూడేనికి చేరుకుంది. అంతకు ముందు బస్సుయాత్రకు వామపక్ష విద్యార్థి సంఘాలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోస్టాఫీస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రావి శివరామకృష్ణ, సిద్ధినేని కరుణాకర్, పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పుల్లయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట రమేష్, పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాము, ఏఐడీవైఓ రాష్ట్ర కార్యదర్శి భరత్, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి భరత్, ఏఐఎఫ్‌డీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ తదితరులు మాట్లాడారు. ఇంటికో ఉద్యోగమిస్తామని హామీనిచ్చిన ముఖ్య మంత్రి కేసీఆర్ కనీసం ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారన్నారు. లక్షన్నర ఉద్యోగాలు భర్తీచేస్తామని నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఓపక్క నోటిఫికేషన్‌లు ఇస్తూ... మరోపక్క అనుచరులతో కోర్టుల్లో పిటీషన్‌లు వేస్తూ.. మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఖాళీపోస్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ జిల్లా కన్వీనర్ మల్లెల రామనాథం, ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు చార్వాక యాత్రకు సంఘీభావం తెలియజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు. రాహుల్, ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు, పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి పృధ్వి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. రమేష్, బీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జలీల్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి ఆర్ఎస్‌సీ బోస్, టీవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాల కృష్ణ, టీవీవీ జిల్లా కన్వీనర్ నాగరాజు పాల్గొన్నారు.

భూ ప్రక్షాళనను వేగవంతం చేయాలి: కలెక్టర్

కొత్తగూడెంకలెక్టరేట్, జనవరి1: రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన (ఆధునికీకరణ)ను వేగవంతం చేసి రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు రెవెన్యూ అధికారులు కోరారు. నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా రెవెన్యూ ఎంప్లాయిస్ ఆఫీసర్స్ అసోసియేషన్, తహసీల్దార్స్ అసోసియేషన్స్, వీఆర్వోల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోకలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతును, జాయింట్ కలెక్టర్ రాంకిషన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భగవాన్‌రెడ్డి, తహసీల్దార్ల సంఘం అధ్యక్షుడు గనియా, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు భాస్కర్‌రావు అధికారులను కలిసిన వారిలో ఉన్నారు.

నేటినుంచి రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్‌టోర్నీ

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 1: డిస్ట్రిక్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో మంగళవారం నుంచి రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీ నిర్వహించనున్నారు. పెవిలియన్ గ్రౌండ్, సర్దార్ పటేల్ స్టేడియంలో సీనియర్ పురుషులు, మహిళలకు వేర్వేరుగా ఈ పోటీలు జరగనున్నాయి. టోర్నీకి రాష్ట్రంలోని పాత పది జిల్లాల నుంచి జట్లు హాజరవుతున్నట్లు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎంవీ.రమణ యాదవ్ తెలిపారు. పోటీలో పాల్గొన డానికి వచ్చే క్రీడాకారులకు, కోచ్‌లు, మేనేజర్లకు ఉచితభోజన వసతి ఏర్పాట్లుచేసినట్టు ఆయన పేర్కొన్నారు.

బామ్మ@102



కేకు కట్ చేస్తున్న కాంతాయమ్మ

చర్ల,జనవరి 1: మండల పరిధిలోని ఆర్ కొత్తగూడెం గ్రామానికి చెందిన కలిదిండి కాంతాయమ్మ 102పూర్తి చేసుకున్నారు. 1916 జనవరి 1న ఆమె జన్మించారు. దీంతో కుటుంబసభ్యులు అందరూ కలిసి ఆర్‌కొత్తగూడెంలో పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ఇప్పటికీ కాంతాయమ్మ ఆరోగ్యకరంగా ఉన్నారు.

'పల్లెపల్లెకు తెలుగుదేశం' పరిశీలకుల నియామకం

హైదరాబాద్, జనవరి 1: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18నుంచి నిర్వహించే పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమ పర్యవేక్షణకు 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు పరిశీలకుల నియామకం జరిగింది. టీడీపీ-టీఎస్ అధ్యక్షుడు ఎల్.రమణ నియమించిన వారి జాబితాను పార్టీ కార్యక్రమాల కమిటీ కన్వీనర్ జి.బుచ్చిలింగం సోమవారం వెల్లడించారు. అలాగే, ప్రతీ రెండు పార్లమెంటు నియోజకవర్గాలకు ఓ నాయకుడిని సమన్వయకర్తగా నియమించారని పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సామా భూపాల్‌రెడ్డిని పరిశీలకుడిగా నియమించగా... మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంటు స్థానాలకు నల్లూరి దుర్గాప్రసాద్‌ను సమన్వయకర్తగా టీడీపీ-టీఎస్ అధ్యక్షుడు నియమించారు.

కిడ్నీవ్యాధి బాధితుడికి ఆర్థికసాయం



మీరాకు ఆర్థిక సహాయం అందిస్తున్న యువకులు

బూర్గంపాడు, జనవరి01: బూర్గంపాడుకు చెందిన ఎస్‌డి. మీరా రెండు కిడ్నీలు చెడిపోవటంతో, మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయాన్ని ఈ నెల 23న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించిన కథనానికి దాతలు స్పందిస్తున్నారు. సోమవారం బూర్గంపాడు జడ్పీటీసీ సభ్యుడు భట్టా విజయగాంధీ, బూర్గంపాడు యువకులు మీరా కుటుంబానికి రూ.13 వేలు ఆర్థిసాయం అందించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి మీరా ఆరోగ్య సమస్యను తీసుకెళ్లి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డేగల రాజు, దుద్దుకూరి రాజా, భజన ప్రసాద్, ఆరిఫ్, మందా ప్రశాం , అనిల్, నాసీర్, సాగర్, కిషోరు పాల్గొన్నారు.

సారా రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

సుజాతనగర్, జనవరి1: సారా రవాణా చేస్తున్న వ్యక్తిని సోమవారం సుజాతనగర్ ప్రధాన సెంటరులో కొత్తగూడెం ఎక్సైజ్‌పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పిచుకులపాడు పంచాయతీ గుండువారిగూడేనికి చెందిన లావుడ్యా చంద్రప్రసాద్ నుంచి 20లీటర్లను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజులుగా పిచుకులపాడు నుంచి సారాను కాలేజీబ్యాగుల్లో ప్యాక్‌చేసి బస్సులో కొత్తగూడెం చేరుకుంటున్నాడు. జూలూరుపాడు మండలం మాచినేనిపేటకు మద్యాన్ని పంపిణీ చేస్తున్నాడు. పోలీసులు కేసు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఎస్ఐ తెలిపారు.

పినపాక

చంద్రకళ కు ఘనసన్మానం



అశ్వాపురం జనవరి1: జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయిన అశ్వాపురం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు మెర్విెనేని చంద్రకళను మండల టీడీపీ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తుళ్ళూరి బ్రహ్మయ్య , పినపాక నియోజక వర్గ ఇన్‌చార్జ్ భవానీశంకర్, ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు సదర్‌లాల్, అశాపురం సర్పంచ్ శారద తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

'సహకారరుణాలను సద్వినియోగపర్చుకోవాలి'



రుణాలు పంపిణీ చేస్తున్న బ్రహ్మయ్య.

అశ్వాపురం జనవరి1: సహకార రుణాలను రైతులు సద్వినియోగ పర్చుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య అన్నారు. సోమవారం అశ్వాపురం సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయన రైతులకు రుణాలు పంపిణీ చేశారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు. సంఘం అభివృద్ధికి సభ్యులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, నెల్లిపాక సింగిల్ విండో చైర్మన్‌మర్రి మల్లారెడ్డి,సొసైటీ సీఈవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా తుళ్లూరి



ప్రకాష్‌ను అభినందిస్తున్న నాయకులు

అశ్వాపురం జనవరి1; అశ్వాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుఇగా అశ్వాపురానికి చెందిన తుళ్ళూరి ప్రకాశ రావు సోమవారం ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా జరిగిన పార్టీ మండల సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. ప్రకాష్ ఇప్పటి వరకు మండల తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. తనపై నమ్మకంతో అధ్యక్షపదవి అప్పగించిన టీడీపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ప్రకాష్‌ను పినపాక నియోజక వర్గ ఇన్‌చార్జ్ భవాని శంకర్, ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, చంద్రకళ అభినందించారు.

కేసీఆర్ చిత్ర పటానికి దివ్యాంగుల క్షీరాభిషేకం

అశ్వాపురం జనవరి1; మండల దివ్యాంగు సంఘం ఆధ్వర్యంలో సోమవారం సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షడు వేమూరి కృష్ణ మాట్లాడుతూ.. సిఎం కెసిఆర్ దివ్యాంగుల సంక్షేమానికి వరాల జల్లు కురిపించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, హిమామ్, వారన్న రాజ్‌కుమార్, నాగభూషణం తదితరలు పాల్గొన్నారు.

'నయాసాల్'కా జోష్

కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే, మెజిస్ట్రేట్, డీఎస్పీ, ఏరియా జీఎం

మణుగూరురూరల్, జనవరి1: మణుగూరు మండలంలో 2018 న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువకులు, మహిళలు ఇళ్ళవద్ద కేక్‌లను కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించడంతోపాటు సోమవారం తెల్లవారు జామువరకు రంగురంగుల ముగ్గులను ఉత్సాహంగా వేశారు. యువకులు అదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత రహదారులపై కేకలు వేస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ ద్విచక్ర వాహనాలపై పట్టణంలోతిరిగారు. కొంతమంది కేక్‌కు కట్‌చేసి, పిప్పర్ స్ప్రేను గాల్లోకి వదులతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు న్యూ ఇయర్ కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం పీవీ కాలనీ చర్చిలో జరుగుతున్న ప్రార్దనల్లో పాల్గొని ప్రార్ధనలు చేశారు. మణుగూరు ప్రథమశ్రేణి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మెజిస్ట్రేట్ శ్యామసుందర్ ఆయన సతీమణి మాధూరి న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేశారు. ముణుగూరు డీఎస్పీ సాయిబాబా ఆధ్యర్యంలో సబ్ డివిజన్ సీఐలు, ఎస్‌ఐలు మెజిస్ట్రేట్‌ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తిలిపారు. డీఎస్పీ సాయిబాబ తన కార్యాలయంలో న్యూ ఇయర్ కేక్‌ను కట్‌చేసి సీఐలకు, ఎస్‌ఐలకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలపారు. సింగరేణి ఏరియా జీఎం సీహెచ్ నర్సింహారావు న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసి ఏరియా అధికారులకు, కార్మికసంఘ నాయకులకు, కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు రాజకీయపార్టీలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్యర్యంలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీటీపీఎస్ అధికారులు ఎమ్మెల్యే పాయంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆళ్లపల్లి: ఆళ్లపల్లి,మర్కోడు,అనంతోగు గ్రామాల్లో యువత కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను సంబరంగ చేసుకున్నారు. ఆళ్లపల్లిలో మండల కేంద్రంలో ఎస్‌ఐ మేకల కుమారస్వామి యూత్ ఆధ్వర్యంలో కెక్ కట్ చేసి యువతకు, సిబ్బందికి,గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున మహిళలు వాకిళ్ల ముందు హ్యాపీ న్యూ ఇయర్ అక్షరాలను రంగులతో అందగా అలంకరించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

కరకగూడె: మండలంలో నూతన సంవత్సరం సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం లేచినప్పటి నుంచి మహిళలు, యువత ఇళ్ల ముంగిళ్లలో 2017కు గుడబై చెబుతూ 2018 సంవత్సరంకు స్వాగతం పలుకుతూ రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా మోతె గ్రామంలో కబడ్డీ, ఖోఖో, తాడులాగుడు, పరుగుపందెం, పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చర్చిలో దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

నూతన సంత్సర తొలి దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంటేశ్వర్లు సోమవారం పీవీ కాలనీలోని రబ్బాని పలు చర్చిల్లో ప్రార్దనలు చేశారు. అనంతరం చర్చిలో కేక్ కట్‌చేసిన ఆయన వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముత్యం బాబు, రామారావు, పూజారి సోమయ్య, జోగా సారయ్య, తదితరలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు, శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ



నూతన సంవత్సర వేడుకల్లో యువకులు



కేక్‌ను కట్‌చేస్తున్న జీఎం నర్సింహారావు

కోడిపుంజులవాగు బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే



బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు, జనవరి1: మణుగూరు ప్రధాన రహదారిపై నిర్మంచిన నూతన బ్రిడ్జని సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణుగూరు మండలంతోపాటు పక్క మండలాల వాహనదారులు పడుత్ను బాధలు నూతన సంవత్సర ప్రారంభంనుంచే తొలిగి పోతున్నాయని అన్నారు. కార్యక్రమంలో సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి, ఏఎంసీ ఛైర్మన్ విజయనిర్మల, ఎంపీటీసీ సభ్యులు జోగా సారయ్య, జంగం పద్మ, రవి, వార్డు సభ్యులు ఆదిలక్ష్మీ, కిట్టు, డైరెక్టర్‌లు వట్టం రాంబాబు, నాయకులు ముత్యం బాబు, రామారావు, పెద్ది నాగకృష్ణ, కుర్రి నాగేశ్వరరావు, నర్సింహారావు, గాండ్ల సురేష్, మానస, మాదాడి రాజేష్, వెంకన్న, మీరాసాహెబ్, ఆలి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఆర్‌టీయూ నాయకులు రామిరెడ్డి, శర్మ, కోటేశ్వరరావు, ఎమ్మెల్యే సతీమణి పాయం ప్రమీల తదితరలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద భాధితురాలికి చేయూత

మండల పరిధిలోని చిక్కుడుగుంట గ్రామంలో అగ్ని ప్రమాదంలో ఇళ్ళు కాలిపోయిన పొనగంటి చుక్కమ్మకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రూ.6 వేలను అందజేశారు. సోమవారం చుక్కమ్మన్న కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో ముత్యం బాబు తదితరలు పాల్గొన్నారు.

రేగా ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాకప్పి ఆహ్వానిస్తున్న రేగా

మణుగూరు, డిసెంబర్ 1: సమితిసింగారం పంచాయతీ పరిధిలోని బావికూనవరం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు సోమవారం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రేగా కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు కంగాల నాగేశ్వరరావు, ఏనిక సమ్మయ్య, ఇర్పా రమేష్‌లతోపాటు పలువురు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు పోశం నర్సింహారావు, యాదగిరిగౌడ్, అడపా అప్పారావు, ప్రభుదాస్, రామిడి రామిరెడ్డి, వెంకటరాజు, రమణ, రామారవు, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్‌కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా.. కొర్సా ఆనంద్

పినపాక, డిసెంబర్ 1: యూత్ కాంగ్రెస్ పినపాక మండల వర్కింగ్ ప్రసిడెంట్ కొర్సా ఆనంద్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఈ ఎన్నికను నిర్వహించినట్లు మండల కాంగ్రెస్ కమిటీ పేర్కొంది. తనను యూత్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఎన్నుకున్నందుకు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, సొసైటీ అధ్యక్షుడు పొనుగోటి భద్రయ్య, మండల అధ్యక్షుడు నర్సింహారావుకు కొర్సా ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తానని ఆనంద్ ఈ సందర్భంగా తెలిపారు.

సినిమాలు

మణుగూరు

● సత్యభాస్కర	2 కంట్రీస్
● సీతారామ	ఎంసీఏ

ఏటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

చర్ల, జనవరి 1: ఆదివాసీ టీచర్స్ అసోసియేసన్ క్యాలండర్‌ను సంఘం రాష్ట్ర కార్యదర్శి బెండబోయిన సత్యనారాయణ సోమవారం చర్లలో ఆవిష్కరించారు. సోయంశేషు, బాబూరావు, పాయం కనకమ్మ, సరస్వతి, పద్దంబాబు, విజయలక్ష్మి, సోయంరామలక్ష్మి, కొర్సాచిట్టిబాబు, పడిగమురళి, తాటిశ్రీనివాస్, స్వరూప, సోడి బాలకృష్ణ, పాంద్రు హేమ సుందర్, నూపా నాగేశ్వరావు, మోడెం విజయరాం పాల్గొన్నారు.



ఇంటర్వ్యూ

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

జుంకీలాల్: ఎంఈవో



చర్ల, జనవరి 1: ఉపాధ్యాయలు క్రమం తప్పకుండా పాఠశాలలు తెరవాలని విధినిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చర్ల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) జుంకీలాల్ హెచ్చరించారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి' తోమాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: చర్ల మండలంలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయి.

ఎంఈవో: చర్ల మండలంలో మొత్తం 87 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఉపాధ్యాయలు క్రమం తప్పకుండా పాఠశాలలు తెరుస్తున్నారా, మీరు తనిఖీలు చేస్తున్నారా.

ఎంఈవో: ప్రతీ ఉపాధ్యాయుడు క్రమం తప్పకుండా పాఠశాలలను తెరుస్తున్నారు. ప్రతీరోజు మండల కేంద్రంతో పాటు పాఠశాలను తనిఖీలు చేస్తున్నాం. సమయానికి పాఠశాలలకు రాని ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మధ్యాన భోజన పథకం ఎలా నడుస్తోంది. సమస్యలు ఉన్నాయా

ఎంఈవో: పథకం మండలంలో సక్రమంగా నడుస్తోంది. ఉపాధ్యాయలు విద్యార్థులకు బోజనం అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. వంట షెడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. త్వరలో ఆ సమస్యలు కూడా పరిష్కరిస్తాం.

ఆంధ్రజ్యోతి: ఉపాధ్యాయలుకు మీరు ఇచ్చే సూచన

ఎంఈవో: ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు వెళ్ళాలి, విద్యార్థులకు అర్థం అయ్యేలా పాఠాలు బోధించాలి.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

దుమ్ముగూడెం జనవరి 01: మండలంలోని పెడబండిరేవుకు చెందిన పూనెం నర్సింహారావు సోమవారం పిట్టల సంహారానికై ఉపయోగించే విషపదార్థాన్ని తిన్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు తొలుత దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యచికిత్సలకోసం 108 వాహనంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలే కారణమని తెలుస్తోంది.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ మిడిల్ క్లాస్ అబ్బాయి
- విజయభాస్కర్ హలో
- గోపాలకృష్ణ టైగర్ జిందాబాయి
- శివం (సారపాక) రోమియో జూలియట్

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

నియోజకవర్గవ్యాప్తంగా సంబురాలు పాల్గొన్న యువత, అధికారులు, ప్రజాప్రతినిధులు



చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఫాస్టరు



ముగ్గులు వేస్తున్న చిన్నారులు

భద్రాచలం, జనవరి 1: భద్రాచలంలోని సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆదివారం రాత్రి 12 గంటలకు బాబా మేలుకొలుపు హారతితో వేడుకలు ప్రారంభమైనాయి. ఉదయం బాబాకు పాలతో అభిషేకం చేసి నూతన వస్త్రాలను అలంకరించారు. భక్తులు బాబా అభిషేకంలో పాల్గొన్నారు. ఆలయం మొత్తం పూలతో అలంకరించి విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశాసారు. ఈ సందర్భంగా పట్టణ వాస్తవ్యులు న్యాయవాది కోడాలి శ్రీనివాసన్ దంపతులు బాబా బంగారు కిరీటంకు రూ.10వేలు అందజేసారు. అలాగే షిర్డినుంచి తెచ్చిన బాబా చిత్రాలతో కూడిన ఫోటో ఆల్బంను ఆలయ కమిటీ అధ్యక్షుడు మాగంటి సూర్యంకు అందజేశారు. అలాగే మధ్యాహ్నం 500 మంది భక్తులకు భద్రాచలంకు చెందిన ఐటీసీ కాంట్రాక్టరు ఉంగరాల వెంకట్రావు దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

దుమ్ముగూడెం: మండలంలోని పలు చర్చిల్లో సోమవారం నూతన సంవత్సర వే డుకలు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునుండే ప్రార్థనలు ప్రారంభించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో బ్రతకాలని ప్రార్థనలు నిర్వహించారు. కార్య క్రమంలో లక్ష్మీనగరం ఫాస్టర్లు, సునీల్, ప్రదీ ప్తం, మోహన్‌రావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

చర్ల: చర్ల మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను మండల వాసులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం సాయంత్రం నుంచే మండలంలో కొత్త సంవత్సర వేడుకలు కనిపించాయి. మహిళలు, చిన్నారులు ఇళ్ల ముందు అందమైన రంగువల్లులతో ముగ్గులు దిద్దారు. అలాగే ప్రతీ ఒక్కరూ ఈ కొత్త సంవత్సరం అంతా శుభమే కలగాలని పూజలు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక వేడుకలు జరుపు కున్నారు. అలాగే చిన్నా పెద్దా కలిసి పరస్పరం శుభాకాంక్షలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకున్నారు. యువత కూడా ఈ వేడకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోటార్ వాహనాల్లో తిరుగుతూ హ్యాపీ న్యూఇయర్ అంటూ ఉత్సాహంగా సందడి చేశారు.

నేటినుంచి సింగారంలో క్రికెట్ టోర్నీ

దుమ్ముగూడెం జనవరి 01: మండలంలోని సింగారంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల రెండోతేదీనుంచి కల్లూరి రామచంద్రయ్య మండల స్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ బాధ్యుడు ఎన్‌శీతయ్య సోమవారం తెలిపారు. మొదటి బహుమతి రూ9వేలు, రెండో బహుమతి రూ4500లుగా ప్రకటించారు. ముఖ్యంగా రెండు టీంలు పాల్గొనే ఈ టోర్నీ ఈనెల పన్నెండో తేదీన ఫైనల్ నిర్వహిస్తారు. ఎంట్రీ ఫీజు రూ.500లుగా నిర్ణయించారు. క్రీడాభిమానులు, క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.

టి.మాస్ ఫోరం ఆధ్వర్యంలో సాంస్కృతిక మేళ

భద్రాచలం, జనవరి 1: ప్రజా కళలు, సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత అన్ని వర్గాలపై ఉందని టి.మాస్ ఫోరం పట్టణ కన్వీనర్ గడ్డంస్వామి అన్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ టి.మాస్ ఫోరం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సాంస్కృతిక మేళ కార్యక్రమం రాజుపేట కాలనీలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజా కళలను, ప్రజా సంస్కృతి కాపాడాలన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి నాయకులు సీతాలక్ష్మి, మాధవరావు, వినోద్, ఐద్వానుంచి నాదెళ్ల లీలావతి, జ్యోతి, కేవీపీ ఎస్ నాయకులు కృష్ణార్జున్‌రావు, కోరాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్రెష్ వికలాంగుల సంస్థకు బియ్యం, దుస్తులు అందజేత



బియ్యం, నూతన వస్త్రాలు అందజేస్తున్న దృశ్యం

భద్రాచలం, జనవరి 1: భద్రాచలంలోని బ్రెష్ దివ్యాంగుల సంస్థకు పట్టణవాసులు తాళ్లపూడి రాము, చిరంజీవి సేవాసమితి సభ్యులు నూతన సంవత్సరం, సంక్రాంతి వేడుకలు సందర్భంగా ఐదు క్వింటాళ్ల బియ్యం, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాళ్లపూడి రాము మాట్లాడుతూ.. ప్రతి నూ తన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా ఐదు క్వింటాళ్ల బియ్యం, నూతన దుస్తులను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబ సమేతంగా ఇక్కడ ఉన్న దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్, ఎ.రామకృష్ణ, గట్టు వెంకటాచారి, ఎన్.నరసింహ, టివి చంద్రశేఖర్, బ్రెష్ నిర్వాహాకులు అనిల్‌క్రాంతి పాల్గొన్నారు.

విద్యార్థులకు పాదరక్షల అందజేత



మాట్లాడుతున్న ఎన్‌ఆర్ఐ రామకృష్ణారెడ్డి

దుమ్ముగూడెం జనవరి 01: మండలంలోని నరసాపురం ఎస్ఎన్ఏఎం స్మారక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు భవన నిర్మాణదాత(ప్రవాస భారతీయులు)లు సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి సోమవారం పాదరక్షలను పంపిణీ చేశారు. ఉపాధ్యాయుల కృషితోబాటు సూదిరెడ్డి కుటుంబ దాతృత్వాన్ని ఆర్డీవో శివనారాయణరెడ్డి కొనియాడారు. అలాగే పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు మూర్తి తెలుగులోకి అనువదించిన ఒక వృద్ధుడు-సముద్రం పుస్తకాన్ని రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుధాకర్, వెంకటరమణారెడ్డి, శ్రేయారెడ్డి, సాత్విక్, విజయ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

దుమ్ముగూడెం జనవరి 01: మండల పరిధి లక్ష్మీనగరం శివారు ప్రధాన రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో నలుగురు తీవ్రగాయాల పాలయ్యారు. మెదక్ జిల్లాకు చెందిన శీశైలం, విష్ణు, ప్రవీణ, ప్రియాంక పర్ణశాలవైపు కారులో ప్రయాణిస్తున్నారు. నిద్రమత్తు కారణంగా కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టింది. దీంతో శ్రీశైలం, ప్రవీణలకు తీవ్రంగానూ, విష్ణు, ప్రియాంకలు స్వల్పంగా గాయపడ్డారు.

కాగా ప్రమాదంలో ఎనిమిది నెలల పాప సురక్షితంగా బైటపడింది. క్షతగాత్రులను 108 వాహనంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



చెట్టుకు ఢీకొన్న కారు

ఆదివాసీలకు దుప్పట్ల వితరణ



దుప్పట్లు అందిస్తున్న దృశ్యం

చర్ల, జనవరి 1: చర్ల మండల పరిధిలోని అత్యంత మారుమూల ప్రాంతమైన కొండెవాయి గ్రామ ఆదివాసీలకు సోమవారం దుప్పట్లు అందించారు. వీటిని వెంకటాద్రి ట్రస్టు సహకారంతో చర్లకు చెందిన ప్రముఖ అడ్వకేట్ సీహెచ్ సతీష్ కుమార్ అందించారు. స్థానిక ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాల పీడీ ఈశ్వర్, స్థానిక గణేష్‌నగర్‌యూత్ రామగిరి అరుణ్, కట్టం కన్నారావు, ఇరసడ్ల సతీష్,మీసాల సాయి, కొండెవాయి వెళ్ళి అందించారు. ఆదివాసీలకు దుప్పట్లు అందించడం చాలా సంతోషకరమని స్తానిక ఆదివాసీలు అన్నారు.

విహార యాత్రలో విషాదం

- విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి
- మరొకరి పరిస్థితి విషమం
- మృతుడిది కామారెడ్డి జిల్లా




మృతదేహం వద్ద రోదిస్తున్న మిత్రులు, తీవ్రంగా గాయపడిన గుండా సతీశ్

అశ్వారావుపేట రూరల్/టౌన్, జనవరి 01: విహారయాత్ర ఆ కుటుంబంలో విషాదయాత్రగా మారింది. నూతన సంవత్సరాన ఆనందంగా గడిపేందుకు వచ్చిన కళాశాల విద్యార్థుల్లో ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. అప్పటివరకు తమతో ఆడుతూ పాడుతూ గడిపిన స్నేహితుడు చనిపోవటంతో తోటి విద్యార్థులు తీవ్రంగా రోదించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చెందిన శ్రీ రేణుకా వృత్తివిద్యా కళాశాలకు చెందిన దాదాపు 72మంది గతేడాది డిసెంబరు 29న విహార యాత్రకు బయలు దేరారు. ఒక ట్రావెల్ బస్, మరో తుఫాన్ వాహనంలో వివిధ ప్రాంతాలు తిరిగుతూ వస్తున్నారు. ఈక్రమంలో సోమవారం భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. తిరిగి బాన్సువాడ వెళుతున్నారు. అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లి సమీపంలో గల ముత్యాలమ్మ ఆలయం వద్ద ఆగి స్నానాలు చేద్దామని భావించారు. రహదారిపై బస్సు ఉండగా వాహనం గుడిముందుకు వెళ్లింది. వాహనంలో 11మంది ఉండగా అందరూ దిగగా వాహనంపై ఉన్న బ్యాగ్‌లను తీద్దామని మొడే సందీప్(17), గుండా సతీశ్ వాహనం ఎక్కారు. అక్కడే వినాయకపురం నుంచి ఊట్లపల్లికి విద్యుత్తు సరఫరా చేసే 11కె.వీ వైర్లు ఉన్నాయి. తీగలు తక్కువ ఎత్తులో ఉండటం, విద్యార్థులు గమనించకపోవటంతో సందీప్‌కు తీగలు తాకాయి.వాహనానికి విద్యుత్తు సరఫరా కావటంతో, వాహనంపైన ఉన్న మరో విద్యార్థి గుండా సతీశ్ విద్యుదాఘాతానికి గురయ్యాడు. వీరిద్దరని అశ్వారావుపేటలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స అందిస్తుండగా మొడే సందీప్ మృతి చెందాడు. మరో సతీశ్ పరిస్థితి విషమంగా ఉండటంతోచికిత్స కోసం ఖమ్మం తరలించారు. అక్కడ నుంచి హైదరాబాద్ తీసుకెళ్లారు. వీరిద్దరిదీ కామారెడ్డి జిల్లా బిచ్‌కుండా మండలం వాజీద్‌నగర్. ఇద్దరు ఒకేఊరి కావటం, ఒకటో తరగతి నుంచి లిసే చదువుకుంటున్నారు. సందీప్ తండ్రి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు.

విద్యార్థుల కన్నీరుమున్నీరు

ఈ ఘటనతో విద్యార్థులంతా ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతదేహం వద్ద రోదించారు.ఆందోళనకు గురైన కొందరు విద్యార్థులు బస్‌నుంచి బయటకు రావటానికి భయపడ్డారు. సాయి అనే విద్యార్థి రోధిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది. ఒకటో తరగతి నుంచి కలిసి చదువుకుంటున్నామనీ, ఎక్కడో పుట్టి ఇక్కడ చనిపోయాడని, సందీప్ తల్లిదండ్రులకు తానేమి చెప్పాలంటూ విలపించాడు. సంఘటన అనంతరం మిగిలిన విద్యార్థులు తిరుగు ప్రయాణమయ్యారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.



ఆలయంవద్ద కిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలు(వృత్తంలో)

విద్యుత్‌శాఖ నిర్లక్ష్యమే కారణమా...?

ప్రమాదానికి కారణం విద్యుత్తుశాఖ నిర్లక్ష్యం కూడా కనిపిస్తోంది. అశ్వారావుపేటతో మామిళ్లవారి గూడెం, వినాయకపురం, తిరుమలకుంట, ఊట్లపల్లి ప్రాంతాల్లో పలుచోట్ల విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతూ ఉన్నాయి. తీగల వలన ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నా సిబ్బంది కొరత అంటూ అధికారులు తీగలను సరిచేయటం లేదు. ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఊట్లపల్లిలో సోమవారం జరిగిన ప్రమాదం కూడా ఇదే తరహాలో జరిగిందనే వాదన వినిపిస్తుంది. ఆలయం వద్దకు నిత్యం భక్తులు వస్తూనే ఉంటారు. అలాంటపుడు తక్కువ ఎత్తులో ఉన్న తీగలను సరిచేయాల్సిన అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టటంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

44 డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు

- నిబంధనలు పట్టించుకోని ఖమ్మం యువత



డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పోలీసులు

ఖమ్మంక్రైం, జనవరి 1: పోలీస్ ఆంక్షలు కఠినంగా జారీ చేసినప్పటికీ నూతన సంవత్సర వేడుకల్లో యూత్ జోష్ ఏమాత్రం తగ్గలేదు... ఆదివారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీల్లో 44 మంది పట్టుబడటం ఇందుకు ఉదాహరణ.. ఖమ్మంలో పదిప్రత్యేక డ్రంకెన్‌డ్రైవ్ కేంద్రాలతో పాటు ప్రత్యేక మోబైల్ పార్టీలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. 33మంది ద్విచక్ర వాహనదారులు, తొమ్మిదికార్లు, నాలుగు ఆటోలు, లారీడ్రైవర్ మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించారు. వాహనాలను స్వాధీనం చేసుకొని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ కమిషనర్ ముందుగానే స్పష్టమైన ఆదేశాలు జారీచేసినా, న్యూఇయర్ వేడుకల్లో ఎప్పటిలానే యువత ఉత్సాహం వెల్లి విరిసింది. పోలీస్‌తనిఖీల్లో పట్టుబడిన మందుబాబులను మంగళవారం కోర్టులో హాజరు పరచనున్నారు.

గాంధీ విగ్రహం ధ్వంసం

- కూసుమంచిలో గుర్తుతెలియని వ్యక్తుల దుశ్చర్య



ధ్వంసమైన విగ్రహం

కూసుమంచి, జనవరి 1: ఖమ్మం జిల్లా కూసుమంచి ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ఆదివారం రాత్రి ధ్వంసం చేశారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ విగ్రహం ముఖభాగాన్ని, కాళ్లను, కర్రను ధ్వంసం చేశారు. సోమవారం ఆర్యవైశ్యసంఘం, వాసవీక్లబ్ బాధ్యులు విగ్రహాన్ని సందర్శించారు. జాతిపిత విగ్రహాన్ని ధ్వంసం చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. రెండేళ్లక్రితం పాఠశాల యాజమాన్యం అభ్యర్థనమేరకు, పిల్లలకు స్ఫూర్తిని కలిగించేందుకు విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరు నెలల క్రితం జీళ్లచెరువు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విగ్రహాన్నిసైతం ధ్వంసం చేశారని, ఇప్పుడు కూసుమంచిలో దుశ్చర్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే ధ్వంసానికి పాల్పడుతున్నారని అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కూసుమంచి ఎస్‌ఐ రఘును కలిసి ఫిర్యాదు చేశారు. నిందితులను శిక్షించాలని కోరారు. ఫిర్యాదు చసినవారిలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు సీహెచ్.కృష్ణారావు, వాసవీక్లబ్ ఆధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ, రీజియన్ ఛైర్మన్ కొత్తూరు కిషోర్, జిల్లా నాయకులు బోనగిరి రాజేంద్రప్రసాద్, సిరంగి వెంకటేశ్వర్లు, రేపాల శ్యాంసుందర్, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

నేడు ఖమ్మంలో వైద్యసేవల బంద్: ఐఎంఏ

ఖమ్మంటౌన్, జనవరి1: జాతీయ మెడికల్ కౌన్సిల్ ఏర్పాటుకు వ్యతిరేకంగా మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్యసేవలు నిలిపివేస్తున్నట్లు ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డా. బి. శ్రీనివాసరావు, పి. సంధ్యారాణి, ఖమ్మం అధ్యక్ష, కార్యదర్శులు డా. శ్రీకళ, రెహానాబేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌ఎంసీలో వైద్యులకు స్థానం కల్పించలేదని, దీనివల్ల పేద ప్రజలకు వైద్యం అందదని వారు పేర్కొన్నారు. వైద్యం ఖరీదైనదిగా మారుతుందని, బిల్లులు ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళవారం బ్లాక్‌డేగా పరిగణిస్తున్నట్లు చెప్పారు. అత్యవసర సేవలను మాత్రమే వైద్యులు చూస్తారని ఐఎంఎ నేతలు పేర్కొన్నారు.

రైలుకింద పడి వ్యక్తి దుర్మరణం

ఎర్రుపాలెం, జనవరి 1: ప్రమాదవశాత్తూ రైలు కింద పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సోమవారం ఖమ్మజిల్లా రేమిడిచర్ల సమీపంలోని రైల్వేట్రాక్‌పై జరిగింది. కృష్ణాజిల్లా వీరులపాడు మండలం పెద్దపురం గ్రామానికి చెందిన యల్లాపి వెంకట్రావ్(52) రైలుపట్టాలు దాటుతున్నాడు. ఈక్రమంలో విజయవాడ నుంచి సికింద్రాబాద్ వెళ్లే రైలు ఢీకొట్టంతో మృతి చెందాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సత్తుపల్లి రూరల్, జనవరి1: ఆగిఉన్న లారీని ఢీకొట్టి, ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లి శివారులో ఆదివారం అర్థరాత్రి జరిగింది. పెనుబల్లి వైపు నుంచి సత్తుపల్లి ద్విచక్రవాహనంపై వస్తున్న ఉల్లిబోయిన సత్యనారాయణ(27) కిష్టారం సమీపంలోని వై.జంక్షన్ వద్ద లారీని ఢీ కొట్టాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అనంతరం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు పెనుబల్లి మండలం గొల్లగూడేనికి చెందిన వాడిగా గుర్తించారు. నూతనసంవత్సర సందర్భంగా సత్తుపల్లి వైపు వస్తున్నట్లు తెలుస్తోంది.

ఇరువర్గాల పరస్పర దాడులు

ఖమ్మం క్రైం, జనవరి 1: ఫ్యాక్షనిస్టులను తలపించేలా ఖమ్మంలోని రోటరీ నగర్ ప్రాంతంలో రెండు వర్గాలు ఘర్షణకు దిగాయి. కర్రలు, రాళ్లతో పరస్పర దాడులకు పాల్పడ్డారు. ఈ హఠాత్పరిమాణానికి స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. నగరంలో 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ, రెండు గ్రూపులు ఇలా బహిరంగంగా పరస్పర దాడులకు దిగటం గమనార్హం. ఈ ఘర్షణలకు దారి తీసిన కారణం తెలియాల్సి ఉంది. ఈ గొడవపై పోలీస్ స్టేషన్‌లో ఎటువంటి కేసు నమోదు కాక పోవటం గమనార్హం.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తుతెలియని మృతదేహం

ఇల్లెందుటౌన్, జనవరి1: ఇల్లెందు కొత్తబస్టాండ్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి సోమవారం మృతిచెందాడు. బస్టాండ్‌లోని గుండాల వెళ్లే ఫ్లాట్‌ఫాంవద్ద మృతి చెందినట్లు ఎస్‌ఐ కొమిరెల్లి తెలిపారు. మృతుడు యాచకుడని, ఆచూకీ తెలిసినవారు ఇల్లెందు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. ఆయన గడలలుంగీ, గీతలచొక్క ధరించి ఉన్నాడని తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

అశ్వారావుపేట టౌన్, జనవరి 1:చికిత్స పొందుతూమహిళ సోమవారం మృతి చెందింది. అశ్వారావుపటే దొంతికుంట గ్రామానికి చెందిన ముళ్ళగిరి సుభద్ర (20) గతనెల 23న ఇంటి వద్ద చలి మంట వేస్తుండగా, నిప్పంటుకుని తీవ్రంగా గాయపడింది స్పందించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఏఎస్సై శంకర్ వరంగల్ వెళ్లి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అశ్వారావుపేటకు తీసుకొచ్చారు.

నా భర్తను ఎస్‌ఐ చితకబాదారు

- ఐదు నెలల పసిపాప కిందపడినా జాలి చూపలేదు
- భద్రాచలం ఎస్‌ఐ కరుణాకర్‌పై ఎస్పీకి ఫిర్యాదు చేసినమహిళ



బాధితుడు రామకృష్ణ

భద్రాచలం,జనవరి1: తన భర్తను భద్రాచలం పట్టణ ఎస్‌ఐ కరుణాకర్ కర్రలతో చితకబాదారని భద్రాచలానికి చెందిన వల్లభనేని భవాని ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝాకు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఆదివారం అర్ధరాత్రి సాయిబాబా గుడి వెనుక రోడ్డులో మా ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ సమయంలో పోలీసు వాహనంలోని కానిస్టేబుల్ మా ఇంటికి వచ్చి వచ్చారని, నా భర్త రామకృష్ణను స్టేషన్‌కు రావాలని కోరారని చెప్పారు. రేపు వచ్చి కలుస్తానని ఆయన బదులిచ్చాని పేర్కొన్నారన్నారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ కరుణాకర్ ఇంటికి వచ్చి నా భర్త కాలర్ పట్టుకొని కొట్టారన్నారు. కానిస్టేబుల్ నెట్టివేయడంతో తన చేతిలో ఉన్న ఐదునెలల పసికందు సైతం కింద పడిపోయిందని కన్నీటిపర్యంతమైంది. తరువాత తన భర్త తన్నుకుంటూ జీపు ఎక్కించి స్టేషన్‌కు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అనంతరం భర్తను చూసేందుకు పోలీసు స్టేషన్‌కు వెళ్లగా నీ భర్తను రేపు కోర్టుకు పంపిస్తామని పోలీసులు తెలిపినట్లు ఆమె పేర్కొంది. దీనిపై ఎస్పీ అంబర్ కిషోర్‌ఝాకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

దురుసుగా ప్రవర్తించారు
భద్రాచలం ఎస్‌ఐ కరుణకర్

కానిస్టేబుల్ విధి నిర్వహణలో ఉండగా ఆటంకం కల్పించారు. అసభ్యంగా దూషిస్తూ, దురుసుగా ప్రవర్తించి దాడిచేశారు.రామకృష్ణను స్టేషన్‌కు తరలించి, అరెస్టు చేశాం.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 4, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు పెద్దల సహకారంతో సత్ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. బదిలీలు, మార్పులకు ప్రోత్సాహకరం.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యార్థులు పట్టుదలతో వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, ఏజెన్సీలు, రవాణా రంగాల వారికి శుభప్రదం. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చర్యలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి.


మిథునరాశి: (మే21-జూన్21): వడ్డీలు, అడ్వాన్సులు, పారితోషికాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు సర్దుబాటవుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కొత్త పరిచయాలు ఏర్పడతాయి. జనసంబంధాలు విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. భాగస్వామ్యాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. శ్రీవారు, శ్రీమతి గురించి ఆలోచిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రాజకీయ, సినీ, ఆధ్యాత్మిక, సేవా రంగాల వారు కొత్త ప్రాజెక్టులు చేపడతారు. గతం నెమరు వేసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్, సమావేశాలు, బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపతాయి. మ్యూచువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలకు అనుకూలం.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పైఅధికారులు, ప్రముఖులు సహకరిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): టీచర్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరం. దూరంలో ఉన్న వ్యక్తుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పెట్టుబడులు లాభిస్తాయి. రుణాలు, అడ్వాన్సుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయిదాలపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవం తోడ్పడుతుంది. దాన ధర్మాలకు వెచ్చిస్తారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సంకల్పం నెరవేరుతుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, హోటల్ రంగాల వారు గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాలు, పర్యటనలు సాంత్వన కలిగిస్తాయి. యోగ ధ్యానాలపై దృష్టి సారిస్తారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	08
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	06
టీటీడీ సదనం	26	11
సౌమిత్రి సదనం	30	08

తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	06

నిత్య పూజలు

- *తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.*
- *5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.*
- *6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.*
- *ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.*
- *7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.*
- *10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.*
- *సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.*

సంప్రదించాల్సిన నెం: 08749-279855 ● ఈవో రమణమూర్తి: 9491000705 ● ప్రధానార్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 9989507300

అభివృద్ధిలో వివక్షకు తావులేదు

- ప్రజలు మెచ్చే రీతిలోనే పాలన
- సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ ముందుకు
- ప్రతీఒక్కరు తలెత్తుకునేలా ప్రగతి
- ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఖమ్మం టీఆర్ఎస్ భవన్ ప్రారంభం
- రాష్ట్రంలో హైదరాబాదు తర్వాత ఇక్కడే సొంత భవనం




కార్యాలయ ప్రారంభానికి హాజరైన పార్టీ కార్యకర్తలు, నాయకులు



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

(ఆంధ్రజ్యోతిప్రతినిధి - ఖమ్మం)

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాగుతోందని, ఇందులో ఎక్కడ వివక్షకు తావులేదని రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అభివృద్ధిలో వివక్ష చూపే ప్రసక్తే లేదని, లబ్ధిదారుల ఎంపిక అధికార యంత్రాంగమే చూసుకుంటుందని స్పష్టం చేశారు. అభివృద్ధితో ప్రజా మన్ననలు పొంది పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్‌పీ రోడ్డులో నూతనంగా నిర్మించిన పార్టీ నూతన కార్యాలయ శాశ్వత భవనాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాపతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం టీఆర్ఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ ఐడీసీ చైర్మన్ బుడాన్‌బేగ్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ అబివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తోందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఏ పార్టీవారైనా తెలంగాణ బిడ్డగా గౌరవించి వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధిలో వివక్ష చూపే ప్రసక్తే లేదన్నారు. మూడనరేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ నామినేటెడ్ పదవులన్నీ ఉద్యమ నాయకులకు అందించారని తెలిపారు. పార్టీ ప్రారంభం నుంచి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, కొత్తగా చేరిన వారికి, ఇకపై వచ్చే వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, సాగునీటి ప్రాజెక్టులతో ఇతర రాష్ట్రాలకు దీటుగా పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. లబ్ధిదారుల ఎంపికలో నాయకులు, ప్రజాప్రతినిధులు సిపార్స్ చేస్తే మిగిలిన వారు ప్రభుత్వానికి, పార్టీకి వ్యతిరేకంగా ఉంటారని, ఆ ప్రభావం పార్టీ, ప్రభుత్వంపైనా పడుతుందన్నారు. ఇక పార్టీని బలోపేతం చేసేందుకు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నామని, ఖమ్మంలో నిర్మించినట్లే అన్ని జిల్లాల్లోనూ పార్టీకి శాశ్వత కార్యాలయాల నిర్మాణం చేపడతామన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా రెండు జిల్లాల్లో గులాబీ జెండా రెపరెపలాడుతోందని, కార్యకర్తలు, నాయకులు మరింత పట్టుదలతో పనిచేయాలని సూచించారు. ఉద్యమంలో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, శాసనసభ్యులు వారి జాబితా ఇవ్వాలని కోరారు. అభివృద్ధితో పాటు పార్టీ పురోభివృద్ధిలోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నెంబర్-1గా నిలవాలని కోరారు.

పార్టీని క్షేత్రస్థాయినుంచి పటిష్ఠం చేయాలి ఎమ్మెల్యేలు

ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, మంత్రి తుమ్మల సారధ్యంలో జిల్లాను టీఆర్ఎస్‌కు కంచుకోటగా తీర్చిదిద్దుతామన్నారు. మంత్రి పర్యవేక్షణలో నూతన జిల్లా కార్యాలయ భవన నిర్మాణం చేసుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. కొత్త కార్యాలయం ఏర్పాటు ద్వారా రాష్ట్రానికి ఖమ్మం జిల్లా ఆదర్శంగా నిలించిదన్నారు. ఎమ్మెల్యే జలగం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో కూడా పార్టీ నూతన కార్యాలయం ఆరు నెలల్లో నిర్మిస్తామని తెలిపారు. వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పార్టీ విస్తరణకు మంత్రి తుమ్మల జిల్లాను ముందుకు తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వరర్లు, పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ బేగ్‌తో పాటు పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేశ్‌రెడ్డి, తక్కిలపల్లి రవీందర్‌రావు, తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బాలసాని లక్ష్మీనారాయణ, జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, కార్పొరేషన్ చైర్మన్‌లు కొండబాల కోటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, డీడీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, మేయర్ డాక్టర్ పాపాలాల్, టీఆర్ఎస్ నాయకులు తళ్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు అజయ్‌కుమార్, వెంకట్రావ్, తాటి వెంకటేశ్వర్లు, మదన్‌లాల్ డీసీసీబీ చైర్మన్

Jitu Rai is associated with which sports?

General Awareness

1. The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…
1) Jammu 2) Mumbai 3) Mysore
4) Tirupati 5) Imphal

2. The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…
1) S.V.University, Tirupati
2) Osmania University, Hyderabad
3) Jadavpur University, Kolkata
4) Anna University, Chennai
5) None of the above

3. Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?
1) Magnus Carlsen
2) Vladimir Kramnik
3) Fabiano Caruana
4) Viswanathan Anand
5) None of the above

4. Who is the new President of Liberia?
1) Ellen Johnson Sirleaf
2) George Weah
3) Emmerson Mnangagwa
4) Muhammadu Buhari
5) Jacob Zuma

5. Who is the Deputy Chief Minister of Gujarat?
1) Manish Sisodia
2) Nirmal Kumar Singh
3) Sushil Kumar Modi
4) Keshav Prasad Maurya
5) Nitinbhai Patel

6. Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?
1) Antonio Guterres
2) Jim Yong Kim
3) Christine Lagarde
4) Roberto Azevedo
5) Klaus Schwab

7. Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?
1) Andhra Pradesh 2) Telangana
3) Karnataka 4) Tamil Nadu 5) Kerala

8. Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?
1) Switzerland 2) Argentina 3) Brazil
4) Portugal 5) Germany

9. Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?
1) Priyanka Chopra
2) Deepika Padukone
3) Anushka Sharma
4) Parineeti Chopra
5) None of the above

10. 25th National Children's Science Congress (27-31 December 2017) was held in…
1) Ahmedabad, Gujarat
2) Mumbai, Maharashtra
3) Jaipur, Rajasthan
4) Bhopal, Madhya Pradesh
5) None of the above

11. Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?
1) Kumi Naidoo (South Africa)
2) Takehiko Nakao (Japan)
3) Jin Liqun (china)
4) K.V.Kamath (India)
5) None of the above

12. Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?
1) Vinay Sahasrabuddhe
2) Banwarilal Purohit 3) Vajubhai Vala
4) P. Sathasivam 5) C.Vidyasagar Rao

13. Jitu Rai is associated with which sports?
1) Badminton 2) Hockey 3) Cricket
4) Tennis 5) None of the above

14. Which of the following countries is NOT a member countries of BIMSTEC?
1) India 2) Nepal 3) China
4) Myanmar 5) Bhutan

15. Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
1) Bibek Debroy 2) Rajiv Kumar
3) N.K.Singh 4) Sumita Misra
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?
1) China 2) India 3) Brazil
4) Russia 5) None of the above

17. Who is Jai Ram Thakur?
1) The Chief Minister of Gujarat
2) The Chief Minister of Jharkhand
3) The Chief Minister of Haryana
4) The Chief Minister of Assam
5) The Chief Minister of Himachal Pradesh

18. Who is the author book "Age of Anger: A History of the Present"?
1) Salman Rushdie 2) Arundhati Roy
3) Vikram Seth 4) Pankaj Mishra
5) None of the above

19. Which of the following is NOT one of the official languages of United Nations?
1) English 2) Chinese 3) Hindi
4) French 5) Russian

20. In OPEC, E stands for…
1) Economic 2) Energy 3) Exporting
4) Essential 5) None of the above

21. Which country uses "Baht" as its currency?
1) Japan 2) Thailand 3) South Korea
4) Malaysia 5) None of the above

22. Which of the following is related to Chess?
1) ATP Rankings 2) FIFA Rankings
3) ICC Rankings 4) FIDE Rankings
5) None of the above

23. Who is Thomas Bach?
1) The President of ICC
2) The President of FIFA
3) The President of IOC
4) The President of FIH
5) The President of FIDE

24. Find the incorrect pair?
(International Organization and Head Quarters)
1) UNICEF : New York
2) UNESCO : Paris
3) UNCTAD : Geneva
4) UNEP : Nairobi
5) UNIDO : Brussels

25. The World Inequality Report 2018 published by
1) World Economic Forum
2) International Monetary Fund
3) World Bank Group
4) World Inequality Lab
5) None of the above

26. Who is the new Director General of Police of Andhra Pradesh?
1) J.V.Ramudu
2) N.Sambasiva Rao
3) Dr M.Malakondaiah
4) R.P.Thakur 5) None of the above

27. Keoladeo National Park is located in which state?
1) Gujarat 2) Rajasthan
3) Madhya Pradesh 4) Karnataka
5) None of these

28. Find the incorrect one?
1) National Doctors Day : July 1
2) National Teachers Day : September 5
3) National Engineers Day : September 15
4) National Farmers Day : December 23
5) National Voters Day : January 26

29. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000
4) 2001 5) None of these

30. Audrey Azoulay (France) is the Director General of …
1) United Nations Development Programme (UNDP)
2) United Nations Environment Programme (UNEP)
3) United Nations Childrens' Fund (UNICEF)
4) United Nations Industrial Development Organization (UNIDO)
5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)

31. National Dairy Research Institute (NDRI) is located in which state?
1) Uttar Pradesh 2) Gujarat
3) Haryana 4) Madhya Pradesh
5) None of these

32. Which of the following is not a capital city of a country?
1) Buenos Aires 2) Rio de Janeiro
3) Santiago 4) Caracas 5) Havana

33. The world's tallest and longest glass bridge has opened in which country?
1) Russia 2) China 3) Japan
4) Brazil 5) None of the above

34. The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

35. Which of the following is NOT an Indian Private Sector Bank?
1) Yes Bank 2) Bandhan Bank
3) IDFC Bank
4) DBS Bank
5) DCB Bank



A.Ravi Prakash Reddy
Senior Faculty

36. Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?
1) Andhra Pradesh
2) Tamil Nadu
3) Kerala
4) Karnataka 5) Telangana

37. Which of the following organization published the 'Crime in India 2016' report?
1) Central Bureau of Investigation (CBI)
2) Central Industrial Security Force (CISF)
3) National Crime Records Bureau (NCRB)
4) National Investigation Agency (NIA)
5) None of the above

38. Jayant Rikhye is the CEO of…
1) HSBC India
2) Citigroup India
3) Standard Chartered India
4) BNP Paribas India
5) None of the above

39. The current member countries of World Trade Organization (WTO)?
1) 193 2) 189 3) 168 4) 164
5) None of these

40. Winter Olympic Games 2018 will be held in
1) Vancouver, Canada
2) Sochi, Russia
3) Pyeongchang, South Koprea
4) Tokyo, Japan
5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్
సెంటర్, గుంటూరు.

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, అధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారెన్ థామ్సన్, ఫ్రాంక్ నోటేస్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి



భారతదేశ జనాభా

జనాభాపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారత దేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారత దేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్‌లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపర మైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లిలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

ఈశ్వర్‌భాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌలిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు

టిఆర్‌టి - 2017
పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలెక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్ల మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషనల్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్టులను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగావకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

అవీ..ఇవీ



సర్వీస్ లింక్‌డ్ ఉద్యోగోన్నతులు

ఇల్లెందు టౌన్, జనవరి 1: సింగరేణి ఉపరితలంలో ఎనిమిదేళ్ల సర్వీస్ పూర్తిచేసిన కార్మికులకు సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్లు(ఎస్ఎల్‌పీ) కల్పిస్తున్నట్లు జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ, ఎస్‌వోటూ జీఎం సుబ్బారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్ ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రమోషన్లను ఏరియాలోని గనులు, అన్ని విభాగాలకు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ సీహెచ్. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



డిసెంబరులో 113 శాతం ఉత్పత్తి

మణుగూరురూరల్, డిసెంబర్ 1: మణుగూరు ఏరియాకు డిసెంబర్ కు నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 5.84 లక్షల టన్నులు కాగా 6.6 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 113 శాతం సాధించామని ఏరియా జీఎం నర్సింహారావు అన్నారు. తన కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ ఏడాది లక్ష్యాన్ని సాధించడంలో మణుగూరు ఏరియా ముందుందన్నారు. ఓసి-2 ఓబిని వెలికితీయడంలో లక్ష్యంలో 84 శాతం సాధించామన్నారు. 7.6 లక్షల టన్నుల బొగ్గును రవాణ చేశామన్నారు. అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులు సమిష్టింగా పనిచేసి ఉత్పత్తిలో ముందుకు పోవడంపట్ల వారిని అభినందించారు. ఎస్వోటు జిఎం ఎం సురేష్, పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, డీజీఎంలు పాల్గొన్నారు.

5న తెలంగాణ స్థాయి బాడీబిల్డింగ్ పోటీలు

కొత్తగూడెం అర్బన్, జనవరి 1: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు అయిదో తేదీన జరుగుతాయని ఉమ్మడి జిల్లాల బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన బాడీబిల్డర్స్ నేరుగా రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.మరిన్ని వివరాలకు 99895 21531నెంబర్‌లో సంప్రదించాలన్నారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియచేస్తున్న దృశ్యం



కేక్‌కట్ చేసి డీఎస్పీకి తినిపిస్తున్న ఎస్పీ అంబర్‌కిషోర్ ఝా



స్వగృహంలో కేక్ కట్ చేస్తున్న మాజీమంత్రి వనమా

ఘనంగా నూతన వేడుక

కొతగూడెం, పాల్వంచలో కొత్త సంవత్సర ఆగమన వేడుకలు ఘనంగా జరిగాయి. అధికారులు, యువజన , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీలనాయకులు వేడుకల సందర్భంగా కేక్‌లు కట్ చేసి సంబురాల్లో పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

పాల్వంచ టౌన్, జనవరి 1: రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తధ్య మని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. 2018 నూతన సంవత్సర ప్రారంభం వేడుకలు ఆయన నివాసగృహంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్య క్రమంలో సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మహిపతి రామలింగం, వనమా రాఘవేందర్‌రావు, ఎస్‌వీఆర్‌కే. ఆచార్యులు, బందెల శ్రీనివాస్, కొత్వాల శ్రీనివాస్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, గంధమళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కట్ చేసి అభిమానికి కేక్ తినిపిస్తున్న ఎడవల్లి



టీడీపీ రాష్ట్ర కార్యదర్శికి కేక్‌తినిపిస్తున్న ఎస్సీసెల్ అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి..: ఎడవల్లి కృష్ణ

కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని తద్వార రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో సత్తా చాటాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని ఆయన నివాస గృహంలో జరిగిన కార్యక్రమంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. నాయకులు ఉట్కూరి వసంతరావు, నవతన్, చాంద్‌పాషా, అక్కినేని శ్రీను, కాపా శ్రీను, ఉండేటి ఏసుపాదం పాల్గొన్నారు.

టీడీపీతోనే ప్రజలు..: రాష్ట్ర కార్యదర్శి కాపా కృష్ణమోహన్

తెలుగుదేశం తోనే కార్యకర్తలు, అభిమానులు ఉన్నారని, ప్రజలకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర కార్యదర్శి కాపా కృష్ణమోహన్ అన్నారు. నూతన సంవత్సరం వేడుకలను పాల్వంచలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వీరమాచినేని రత్నాకర్, కత్తి శ్రీనివాసరావు, వడ్లమూడి పూర్ణచందర్‌రావు, పాటిబండ్ల అబినవ్, కుటుంబరావు, కట్టా శ్రీధర్, నెహ్రూ, లక్ష్మీపతి, శ్రీను, భాగం బాబు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ కార్యాలయం వద్ద మండల రైతు సమన్వయసమితి కార్యదర్శి కిలారు నాగేశ్వరరావు కేక్‌కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు దొప్పలపూడి సురేష్‌బాబు, కాపర్తి వెంకటా చారి, మల్లెల రవిచంద్ర, నాగమల్లేశ్వర రావు, నల్లమల సత్యం, శిరసాని రమణ, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● పట్టణ టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు రాజుగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.



కిలారుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

కలెక్టర్, జేసీని కలిసిన రెవెన్యూ అధికారులు

నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జేసీ రాంకిషన్‌ను తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి సోమవారం కలిసి బోకేను అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శంకర్, భద్రునాయక్, ధనియాల వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జలసూత్రం భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

కొత్తగూడెం క్రైం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అంబర్‌కిషోర్ ఝా ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. నూతన సంవత్సరం కావడంతో జిల్లాలోని పలువురు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు ఎస్పీ కార్యాలయానికి విచ్చేసి ఎస్పీ అంబర్‌కిషోర్ ఝాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇదే రోజు ఆయన పుట్టినరోజు కూడా కావడంతో ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎస్పీ ఝా కట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అంబర్‌కిషోర్ ఝా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జిల్లాలోని పోలీసులు మరింత అంకుటితదీక్షతో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎఎస్పీ సునిల్‌దత్, అడిషనల్ ఎఎస్పీ రవీందర్, డిఎస్పీ ఎస్ఎం.అలీ, సిఐలు షుకూర్, శ్రీనివాస్, కన్నం కుమారస్వామి, ఎస్బీ సిఐ సుబ్బారావు, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, వన్‌టౌన్ ఎస్ఐలు తిరుపతి, అంజయ్య, వరుణ్‌ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

● గాంధీపథం ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝా, భద్రాచలం ఏఎస్పీ పావురాలను ఎగురవేశారు. వేడుకలకు హజరైన ఎస్సీ,ఎస్టీ హాస్టల్ విద్యార్థులు ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝాను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీపథం నాయకులు చింతలచెర్వు గెర్షం, జ్ఞాన వినోదిని, పి. లక్ష్మి, ఎల్జిబెత్ ఎర్నస్ట్ పరిదా, విద్యార్థినీలు పాల్గొన్నారు.

భూగర్భ గనుల్లో ఉత్పత్తి పెంచాలి

కొత్తగూడెం అర్బన్, జనవరి1: సింగరేణి భూగర్భ గనుల్లో పని తీరును మెరుగు పర్చుకోవాలని ఉత్పత్తి, ఉత్పాదకత పెంచి, రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ఆపరేషన్స్) చంద్రశేఖర్, డైరెక్టర్ ఈఅండ్ఎం శంకర్ కోరారు. సోమవారం కొత్తగూడెం ఏరియాలోని భూగర్భ గనుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భూగర్భ గనుల్లో ఉత్పత్తి వ్యయం తగ్గించాలని సూచించారు. పోటీమార్కెట్లో నిలదొక్కుకోవడానికి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచీకరణసందర్భంగా బొగ్గుకు మార్కెట్‌లోమంచి డిమాండ్ ఉందని, ఇతర సంస్థల పోటీని తట్టుకోవాలన్నారు. నాణ్యమైన బొగ్గుతోనే మార్కెట్లో డిమాండ్ పెరుగుతుందన్నారు. ఇటీవల సంస్థ భూగర్భ గనుల్లో పని చేసే మూడు ఆధునీకరణ ఎల్‌హెచ్‌డీ యంత్రాలను కొనుగోలు చేసి కొత్తగూడెంలోని పీవీకే 5 ఇంక్లైన్‌లో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కంపెనీ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడానికి అధికారులు, కార్మికులు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ జీఎంలు రుషేంద్రుడు టీవీ.రావు, కేవీ. రమణమూర్తి, ఏజీఎం కేవీవీ. సత్యనారాయణ, ఏజెంట్లు బైద్యా, జీపీ.రావు, సేఫ్టీ ఆఫీసర్ కేజీ తివారి, డీజీఎం జ్యోతి, మేనేజర్లు శ్రీనాధ్, కనకయ్య, ప్రకాశరావు, శేషశ్రీ, సెక్యూరిటీ అధికారులు, ఫిట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

8 అధికారుల సమీక్ష సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు



మాట్లాడుతున్న డైరెక్టర్లు

టీఎస్ కాప్ మొబైల్ యాప్ ప్రారంభం

కొత్తగూడెం క్రైం, జనవరి 1: నేరాలను అత్యంగా వేగంగా అరికట్టేందుకు సహాయపడే ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ డీజీపీ మహేందర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పోలీసు సేవలు విస్తృత పరిచేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. టెక్నికల్ పోలీసింగ్ వైపు ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలన్నారు. ఈ యాప్ సహాయంతో కీలక ఆధారాలు, పలు కేసుల రిఫరెన్సులతో పాటు పోలీసు వ్యవస్థను అనుసంధానం చేసుకోవచ్చన్నారు. సహాయసహకారాలతో పాటు నేరాలను అదుపు చేయడానికి ఉపయోగపడుతుందని వివరించారు.

సీఐగా బాధ్యతలు స్వీకరించిన అబ్బయ్య



అశ్వారావుపేట టౌన్, జనవరి1: అశ్వారావుపేట సీఐగా ఎం.అబ్బయ్య సోమవారం రవికుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. అబ్బయ్య రెండునెలల కింద అశ్వారావుపేటకు ఎస్ఐగా వచ్చారు. బదిలీల్లో ఆయనకు ఇదే పోలీస్‌స్టేషన్‌లో సీఐగా పదోన్నతి లభించింది. సీఐ అబ్బయ్య మాట్లాడుతూ ఫ్రెండ్లి పోలీస్‌ను బలోపేతం చేయడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతాన్నారు. ఆయనకు ఏఎస్సై శంకర్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

'నయాసాల్' జోష్

- వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు
- సందడి చేసిన యువత
- ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు
- చర్చిల్లో క్రైస్తవుల ప్రార్థనలు



అన్నపురెడ్డిపల్లి శివాలయంలో భక్తుల పూజలు

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నియోజకవర్గ వ్యాప్తంగా వేడుక లు ఘనంగా జరిగాయి. ఆదివారం సా యంత్రం నుంచి సోమవారం వరకు చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా పట్టణాల్లో, గ్రామాల్లో సందడి చేశారు. మహిళలు ఇళ్ల ముంగిట రంగులు వేస్తూ ఆనందోత్సాహాలతో ఒకరినొకరు 'నయాసాల్' శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అశ్వారావుపేట/అశ్వారావుపేటరూరల్, జనవరి1: 2017కు వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రజలు ఆదివారం రాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు. అశ్వారావుపేట, వినాయకపురం, తిరుమలకుంట, నారాయణపురం, అనంతారం, నందిపాడు, అచ్యుతాపురం, నారంవారిగూడెం, పేరాయిగూడెం ఇలా గ్రామగ్రామాన వేడుకలు అత్యంత ఆనందోత్సహాల మధ్య జరిగాయి. యువత పార్టీలు ఏర్పాటు చేసుకుని ఆనందంతో గడిపారు. వేడుకల్లో భాగంగా ప్రతిచోట కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం మధ్యాహ్నం వరకు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశ్వారావుపేట సాయిబాబా ఆలయంలో సీఐలు రవికుమార్, అబ్బయ్యలు హాజరై పూజలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలునిర్వహించారు. నూతన సంవత్సర వేళ మిఠాయి దుకాణాలు, హోటల్స్, పలావ్ సెంటర్‌లు జనంతో కిక్కిరిసి పోయాయి. ఎటువంటి ఘటనలు జరగకుండా సీఐలు రవికుమార్, అబ్బయ్య ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

చంద్రుగొండలో: మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవరా సాయంత్రం వరకు నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో జడ్పీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి కేక్ కట్‌చేసి సంబరాలునిర్వహించారు. యువత కేరింతలు కొడుతూ.. గ్రామాల్లో తిరిగి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు జరిపారు.

ములకలపల్లిలో..: నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు ఆనందంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి మహిళలు వాకిళ్లను రంగు రంగుల ముగ్గులతో తీర్చిదిద్దారు. అర్ధరాత్రి వరకు యువకులు సెంటర్లలో నృత్యాలుచేస్తూ సందడి చేశారు. అనంతరం ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సోమవారం ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థన నిర్వహించారు.

అన్నపురెడ్డిపల్లి...: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం నుంచి సోమవారం సాయంత్రం వరకు ఘనంగా జరిగాయి. నూతన సంవత్సర సందర్భంగా పలు గ్రామాల భక్తులు ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామాల్లో పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



నారాయణపురంలో భక్తుల పూజలు



వినాయకపురం వైద్యశాలలో..



పూజలు చేస్తున్న సీఐలు



చంద్రుగొండలో..



ములకలపల్లిలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ

- టీపీసీసీ మహిళా కార్యదర్శి సున్నం నాగమణి

అశ్వారావుపేట, జనవరి1: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాలని టీపీసీసీ మహిళా కార్యదర్శి సున్నం నాగమణి పిలుపునిచ్చారు. సోమవారం రెడ్డిగూడెంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఎస్టీసెల్ జిల్లా కో కన్వీనర్ చిప్పల కొమ్మిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. అనంతరం రెడ్డిగూడేనికి చెందిన ఎన్డీ, టీడీపీ, వైసీపీలకు చెందిన చిప్పల భద్రారెడ్డి, బొల్లు నాగిరెడ్డి, రెడ్డిమళ్ల కృష్ణ, ఉమ్మల లచ్చిరెడ్డి, రేపాని నాగరాజు, ఉమ్మల సురేష్‌రెడ్డి, ఉమ్మల ఏసురెడ్డి, కూరపాటి శివ, బొల్లు నవీన్‌రెడ్డి, యాట్ల చెన్నారెడ్డి, బొల్లు కిరణ్ రెడ్డి, ఉమ్మల భాస్కరరెడ్డి, ఉమ్మల ప్రతాప రెడ్డి తదితర 20 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బొడ్డు నాగభూషణం, జుజ్జూరు దుర్గారావు, బీసీసెల్ జిల్లా అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేల్పుల నాగమహేశ్వరరావు, బొల్లు వెంకటేశ్వరరెడ్డి, ఓబీసీ చైర్మన్ శాఖా చక్రధరరావు, ఉమ్మల దాసిరెడ్డి, కక్కిరాల పురుషోత్తమరావు, కక్కిరాల చినలక్ష్మణరావు, పల్లేల రాంబాబు, ఉప్పల మహేశ్వరరావు, వీర్నాల మహేశ్వరరావు పాల్గొన్నారు.



పలు పార్టీల వారిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

మొక్కజొన్నకు 'వల' రక్ష

చంద్రుగొండ, జనవరి1: పంటలను కోతుల బారీ నుంచి రక్షించుకునేందుకు రైతులు వలలను ఫెన్సింగ్‌లా ఏర్పాటు చేసుకుంటున్నారు. మండలంలో 500 ఎకరాల్లో మొక్క జొన్న సాగు చేస్తున్నారు. గ్రామాల్లో కోతులు అధికంగా ఉండటంతో వాటి నుంచి పంటను కాపాడుకునేందుకు ఎకరానికి రూ.5వేలు నుంచి రూ. 10వేలు వెచ్చించి వలలను ఏర్పాటు చేసినట్టు రైతులు తెలిపారు. కోతుల బెడదనుంచి రక్షించాలని కోరుతున్నారు.



మొక్కజొన్న పంటకు రక్షణగా వల

ఆదివాసీ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడిగా ప్రసాద్



అశ్వారావుపేట టౌన్, జనవరి1: తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని నందిపాడు గ్రామానికి చెందిన మడకం ప్రసాద్ దొర ఎన్నికయ్యారు. టేకులపల్లి మండలం లచ్చిగూడెంలో రెండు రోజుల క్రితం రాష్ట్ర అధ్యక్షులు సోయం బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపికచేశారు. ప్రసాద్ ఆదివాసీ సంఘం మండల కార్యదర్శిగా, దమ్మపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఎన్నికపట్ల పలువురు హర్షం వ్యక్తంచేశారు.

గోదాముల అభివృద్ధికి నిధులు

- 'ఆంధ్రజ్యోతి'తో దమ్మపేట ఏఎంసీ చైర్మన్ తానం లక్ష్మి



ములకలపల్లి, జనవరి 1: దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని గోదాముల అభివృద్ధికి రూ.34లక్షల నిధులు మంజూరైనట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తానం లక్ష్మీ తెలిపారు. ఆమె సోమవారం 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి:మీరు పదవి చేపట్టిన తర్వాత మంజూరైన నిధులు?

దమ్మపేట ఏఎంసీ చైర్మన్ లక్ష్మి: చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి 11 నెలలు కావస్తుంది. ఇప్పటి వరకు రూ.34లక్షలు నిధులు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: మీ పరిధిలో ఉన్న మార్కెట్ యార్డులు..చేపట్టిన అభివృద్ధి పనుల గురించి?

చైర్మన్: దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులు మాపరిధిలో ఉన్నాయి. అశ్వారావుపేటలో రూ.32లక్షలు ఖర్చుతో ప్రహరీగోడ, ములకలపల్లిలో రూ. రెండు లక్షలతో సోలార్ లైట్లు ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి: ఏఎంసీలో సెస్ లక్ష్యమెంత?

చైర్మన్: సెస్ లక్ష్యం సంవత్సరానికి రూ.1.62కోట్లు కాగా.. ఇప్పటి వరకు రూ.1.10కోట్ల పనులు చేశాం.

ఆంధ్రజ్యోతి: రైతులకు మీరిచ్చే సలహా, సూచనలు..?

చైర్మన్: రైతులు పండించిన పంటలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందండి. గ్రామాలకు వచ్చే దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు.

షిరిడీ సాయి ఆలయానికి వెండి పాదుకల బహూకరణ

ములకలపల్లి, జనవరి1: మండల కేంద్రంలోని షిరిడీ సాయి బాబా ఆలయానికి సోమవారం కొదుమూరి వీరగోపాల్ కుటుంబ సభ్యులు వెండి పాదుకలను బహూకరించారు. తన తండ్రి కొదుమూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థంగా రూ.25వేల పాదుకలను ఆలయ అధ్యక్షుడు బిక్కుమళ్ల ప్రభాకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సద్గురు ఫౌండేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు బి. వేణుగోపాల్, కమిటీ సభ్యులు ఉన్నారు.



అందజేస్తున్న దృశ్యం

సన్న బియ్యం వండ.. లావుండ!

ఆంధ్రజ్యోతి పరిశీలన

పాల్వంచ మండలంలోని ఓ గ్రామపంచాయతీకి చెందిన ఓ తెల్లరేషన్‌కార్డు దారుడికి నెలకు 24 కిలోల బియ్యం ఇస్తున్నారు. బియ్యం లావుగా, పురుగులు, మెరిగలు ఎక్కువగా ఉంటుండటంతో వాటిని అదే గ్రామానికి చెందిన వ్యాపారికి కిలోకు రూ.ఎనిమిది చొప్పున అమ్ముతున్నాడు. ఆ వ్యాపారి అదే బియ్యాన్ని రైస్ మిల్లుకు రూ.10 చొప్పున విక్రయిస్తున్నాడు. మిల్లులో పాలీష్ చేసి ఆ బియ్యాన్నే మార్కెట్‌లో కిలోకు రూ.35కు విక్రయిస్తున్నాడు. జిల్లాలో సాగుతున్న రేషన్ బియ్యం దందాలో ఇదో కోణం.

ఇల్లెందు మండలం సుదిమళ్ల గ్రామంలోని రేషన్‌షాపు పరిధిలో ఆరు గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో సుమారు వెయ్యి కుటుంబాలు నివసిస్తున్నాయి. 666 రేషన్‌కార్డులుండగా అందులో 631 తెల్ల రేషన్‌కార్డులు. 35 ఏఏవై (30 కిలోల బియ్యం లభించేవి) ఉన్నాయి. రేషన్ బియ్యం సరఫరా చేయగానే దళారులు ఆటోల ద్వారా వాలిపోతారు. కిలో రూ. ఐదు నుంచి ఆరుకు కొనుగోలు చేస్తారు. వాటిని నేరుగా మహబూబాబాద్, కాకినాడ మిల్లులకు తరలిస్తున్నారు. అక్కడి మిల్లర్లు రీసైక్లింగ్ చేసి మార్కెట్‌లో లభిస్తున్న 25 కిలోల బ్యాగలో ఈ బియ్యాన్ని 5 నుంచి 10 కిలోలు కలుపుతున్నారు. బయట కూడా సన్నబియ్యం పేరుతో కిలో రూ.28 నుంచి రూ.30కి అమ్ముతున్నారు. రీసైక్లింగ్ బియ్యాన్నే రవ్వగా మార్చి కిలో రూ.25కు, పిండికొట్టి రూ.30కి విక్రయిస్తున్నారు.



భద్రాచలంలో ఇటీవల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

భద్రాచలం, జనవరి 1: ఖరీదు ఎక్కువైనా సరే కొనాలనిపించేలా మురిపించే సన్న బియ్యం.. వండగానే మెత్తగా, ముద్దలు ముద్దలుగా అవుతోందా? రుచీపచీలేకుండా ఉంటోందా? అయితే.. మీరు కొనుగోలు చేసింది సన్నబియ్యం కాని సన్నబియ్యం! ఇదేదో కొత్త రకం బియ్యమేమీ కాదు.. మనకు బాగా తెలిసిన దొడ్డు బియ్యమే! ఆ బియ్యాన్నే చక్కగా పాలిష్ చేసి సన్నబియ్యంగా మార్చుతున్నారు. చక్కని బ్రాండ్ నేమ్ ఏదో పెట్టి.. బహిరంగ మార్కెట్‌లో రిటైల్‌గా వినియోగదారులకు అంటగడుతున్నారు. తద్వారా భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ బియ్యం అక్రమాలపై పౌరసరఫరాల శాఖ కొరడా ఝుళిపించడంతో రాష్ట్రంలో మిల్లర్లు, వ్యాపారస్తులు కుమ్మక్కయి ఇలా నయా దోపిడీకి తెరతీశారు. దీంతో బియ్యాన్ని కొని.. వండిన తర్వాత గానీ 'అసలు మోసం' తెలియకపోవడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు.

బియ్యం దందాకు పగ్గాలు వేయడంతో

రేషన్ బియ్యం దందా, బియ్యం అక్రమ రవాణాకు ప్రభుత్వం పగ్గాలు వేయడంతో జిల్లాలో చాలామంది మిల్లర్లు రిటైల్ వ్యాపారంపై దృష్టిపెట్టారు. రైతుల నుంచి బాయిల్డ్ రైస్(ఉప్పుడు బియ్యం)ను కొనుగోలుచేస్తున్నారు. ఇందులో 60శాతం బియ్యం, 40శాతం నూక ఉంటుంది. ఈ బియ్యాన్ని దాదాపుగా దొడ్డుబియ్యంగానే పరిగణిస్తారు. అంత రుచిగా ఉండకపోవడంతో ఈ బాయిల్డ్ బియ్యాన్ని తినేందుకు జనాలు పెద్దగా ఇష్టపడరు. ప్రస్తుతం ఖరీఫ్‌లో సుమారు 70 శాతం వరకు బాయిల్డ్‌రైసే. ఈ బియ్యానికి కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో మాంచి డిమాండ్ ఉంటుంది. దీంతో ఆ రాష్ట్రాలకు ఈ బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని పేరు రాసేందుకు ఇష్టపడని ఓ వ్యాపారి ఆంధ్రజ్యోతితో పేర్కొనడం గమనార్హం.

పాలిస్ చేసి సన్నగా మార్చి..

కొందరు మిల్లర్లు తెలివిగా ఈ బియ్యానికి పాలిష్ చేయించడం, స్టీమ్ చేయడం ద్వారా సన్నబియ్యంగా మారుస్తున్నారు. ఇలా మార్చిన బియ్యం అచ్చంగా సోనామసూరి మాదిరిగా కనిపిస్తాయి. దీనిని వండిన తర్వాతనే అసలు మోసం తెలుస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో వ్యాపారులు అమ్మకాలు చేస్తున్న సన్న బియ్యంలో అధికశాతం పాలిష్ పట్టినవే ఉంటున్నాయి. చాలా తెలివిగా వ్యాపారులు దీనిని వినియోగదారులకు అంటగడుతున్నారు. రకరకాల బ్రాండ్‌ల పేర్లతో అమ్ముతున్నారు. మిల్లర్లు ఇలా పాలిష్‌పట్టిన బియ్యాన్ని కేజీ రూ.30కే వ్యాపారులకు విక్రయిస్తుండగా.. వారు వినియోగదారులకు కేజీ రూ.45 నుంచి రూ.50 వరకు అమ్ముతున్నారు. ఇలాంటి బియ్యం కొనుగోలుచేసిన వారు వండిన తర్వాత అన్నం దొడ్డుగా కావడం, రుచి లేక పోవడం వంటి ఫిర్యాదులు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో అసలు సిసలు సోనామసూరి బియ్యం కూడా కేజీ రూ.50 నుంచి రూ. 60కి అమ్మకాలు చేస్తున్నారు. ప్రస్తుతం బియ్యం ధరలు కూడా క్వింటాకు రూ. నాలుగు నుంచి రూ. ఐదు వేలకు చేరిందని అంటున్నారు. దీంతో రిటైల్ మార్కెట్‌లో ధరలు పెరిగిపోతున్నాయి. గత మూడు నెలల్లో సన్నబియ్యం ధరలు కిలోకు దాదాపు రూ.10దాకా పెరిగాయి. ఇది వరకు రూ.40కు నాణ్యమైన సన్నబియ్యం లభించేది. ప్రస్తుతం రూ. 50 పెట్టినా నాణ్యమైన బియ్యం వస్తుందన్ననమ్మకం లేకుండా పోయిందని వినియోగదారులంటున్నారు. రిటైల్ మార్కెట్‌పై ప్రభుత్వం పెద్దగా పట్టించుకోక పోవడంతో ధరలు ఇష్టారాజ్యంగా పెంచేస్తున్నారు. ఇదే ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు పాలిష్‌పట్టిన ఉప్పుడు బియ్యాన్ని వ్యాపారులతో కలిసి రిటైల్ మార్కెట్‌లోకి తెచ్చి, అధిక ధరలకు అమ్ముతున్నారు. జిల్లావ్యాప్తంగా ఇలాంటి అక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి.

కుమ్మక్కయి పక్కదారి పట్టిస్తున్నారు

ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రాయితీ బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఓ వైపు డీలర్లు, అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతుంటే.. మరోవైపు లావుగా ఉన్నాయని, అన్నం బాగుండటం లేదని లబ్ధిదారులు అమ్ముకుంటున్నారు. మరికొన్ని చోట్ల అవే బియ్యాన్ని పాలిష్ చేసి బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధకు విక్రయిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6,71,384 రేషన్‌షాపులున్నాయి. ప్రభుత్వం నుంచి 1, 24,85,061 క్వింటాళ్ల బియ్యం వస్తున్నాయి. తెల్ల రేషన్‌కార్డుదారుడికి ఒక్కొక్కరికి ఆరు కిలోలు, అంత్యోదయ కార్డుకు 35 కిలోలు, అన్నపూర్ణకార్డు దారుడికి ఉచితంగా పది కిలోలు ఇస్తున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుం చి బియ్యం రవాణా జరుగుతుండగా చాలా చోట్ల డీలర్లు, అధికారులు కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారు. కొన్నిచోట్ల బియ్యాన్ని వండుకు ని తినేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. బియ్యం తీసుకెళ్లకుంటే కా ర్డులు రద్దవుతాయని డీలర్లు ప్రచారం చేస్తుండటంతో లబ్ధిదారులు అయిష్టంగా తీ సుకెళ్లి ఇంట్లో నిల్వ చేస్తున్నారు. ఇంకొందరు బియ్యాన్ని పశువులు, కోళ్లకు దాణాగా వి నియోగిస్తున్నారు. కొందరు వ్యాపారులు పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. పేదలకు అందాల్సిన బియ్యం 80 శా తం వరకు పక్కదారి పడుతోంది.

ప్రాణాలు పోతున్నాయ్!

బీటీపీఎస్‌లో వరుస ప్రమాదాలు.. మృత్యువాతపడుతున్న కార్మికులు .. కానరాని రక్షణ చర్యలు

మణుగూరు రూరల్, జనవరి1: మణుగూరు, పినపాక మండలాల సరిహద్దు ప్రాంతంలో నిర్మిస్తున్న భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయి. 2015 మార్చి 28న ఈ ప్లాంట్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఏడాదిలోనే ఒక యూనిట్‌ను ప్రారంభించాలన్న లక్ష్యంతో పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. 2015లో డిశంబర్ 12న ఎన్‌జీటీ పర్యావరణ అనుమతులు లేవని.. బీటీపీఎస్ నిర్మాణ పనులను వెంటనే నిలిపి వేయాలని స్టే విధించింది. కాగా.. జెన్కో అధికారులు, సీఎం కేసీఆర్ కృషితో 2017 ఫిబ్రవరి నెలలో బీటీపీఎస్ నిర్మాణానికి ఎన్‌జీటీ స్టేను ఎత్తివేస్తూ అనుమతులు ఇచ్చింది. దీంతో ఇప్పటికే నిర్మాణ పనులు ఆలస్యం అవడంతో జెన్కో అధికారులు పనుల్లో వేగం పెంచారు. మార్చి చివరి మాసంలోపు ఎలాగైనా ఒక యూనిట్‌ను ప్రారంభించాలనే లక్ష్యంతో సాగుతున్న జెన్కో అధికారులు, బీహెచ్‌ఈఎల్ అధికారులు కార్మికుల రక్షణను గాలికి వదిలేశారనే ఆరోపణలున్నాయి.

ఇదీ ప్రాజెక్టు తీరు

1080 మెగావాట్ల సామర్థ్యంతో రూ.5,200 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. సుమారు 1500 కార్మికులు పనుల్లో నిమగ్నమవుతున్నారు. పనులను కూడా రేయింబవళ్లూ చేస్తున్నారు. ఇంత వరకూ బాగానే ఉన్నా పనుల ప్రదేశంలో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కార్మికులకు వెట్టిచాకిరీ చేయిస్తున్న కాంట్రాక్ట్ సంస్థలు కనీస వేతనాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని సమాచారం. గత్యంతరం లేక తాము పనులు చేస్తున్నామని కార్మికులు అంటున్నారు.

వరుసగా మూడు ప్రమాదాలు...

బీటీపీఎస్ నిర్మాణ పనులను శరవేగంగా చేపట్టిన జెన్కో, బీహెచ్‌ఈఎల్ అధికారులు కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవడంలేదనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. మణుగూరు పట్టణంలోని అశోక్‌నగర్ ప్రాంతానికి చెందిన బి రాంప్రసాద్(24) బీటీపీఎస్‌లో ఓ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గతేడాది నవంబర్ 15న వెళ్లిన రాంప్రసాద్ కాంక్రిట్ యంత్రం వద్ద పని చేస్తుండగా క్యాబిన్ కూలిపోవడంతో మధ్యలో చిక్కుకుని తీవ్రగాయాలపాలై మృతిచెందాడు.

● ఆరురోజుల క్రితం బీటీపీఎస్‌లోని టర్బో జెనరేటర్ నిర్మాణానికి కాంక్రీట్ పోల్ (కాలమ్స్) కోసం వేసిన ఇనుపచువ్వలు ఒక్కసారిగా ఓ వైపునకు ఒరిగి పడిపోయాయి. ఆ సమయంలో అక్కడ కార్మికులెవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. కాంక్రీట్ పోల్ కోసం చువ్వలను ఏర్పాటు చేసిన సదరు కాంట్రాక్టర్ దానికి అనుసంధానంగా ఇనుప పైపులను ఏర్పాటు చేయలేదు. ఫలితంగా చిన్నపాటి గాలికే అది కూలింది.

● ఓ కంపెనీ బీటీపీఎస్‌లో స్విచ్‌యార్డు పనులు నిర్వహిస్తోంది. స్విచ్‌యార్డు వద్ద వెలికి తీసిన మట్టిని తరలించేందుకు ట్రాక్టర్‌లను వినియోగిస్తున్నారు. గత మంగళవారం స్విచ్‌యార్డు నుంచి అధిక లోడ్‌తో బయల్దేరిన ట్రాక్టర్ ఓవర్ లోడ్ కారణంగా మట్టిని డంపు చేసే ప్రాంతంలో ట్రాక్టర్ ఇంజన్ ఒక్కసారిగా గాల్లోకి లేచి వెనుక్కు పడిపోయింది. ఈ సంఘటనలో చిక్కుడుగుంట ప్రాంతానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కర్ల సాయికిరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు.



టీజీ కాంక్రీట్ పోల్ చువ్వలు పడిపోయిన దృశ్యం

రక్షణ సూత్రాలను పాటిస్తున్నాం
జెన్కో సీఈ బాలరాజు

బీటీపీఎస్ నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి అన్న రక్షణ సూత్రాలను పాటిస్తున్నాం. ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన డ్రైవర్ విషయంలో ట్రాక్టర్ యజమాని, పనులు చేస్తున్న శ్రీకో కంపెనీనే పూర్తి బాధ్యత వహించాలి. లైసెన్స్ లేని డ్రైవర్‌లను మేము రానివ్వకపోయిన వారు దొంగచాటుగా వచ్చి పనులు చేస్తున్నారు. అది సదరు కాంట్రాక్టర్ గమనించాలి. సిస్కాన్ కంపెనీ నిర్మిస్తున్న బాచింగ్ ప్లాంట్ బీటీపీఎస్ కాంపౌండ్‌లో లేదు. టీజీ టవర్ కాలవ్ రాడ్‌లు పడిపోవడానికి అక్కడ పనిచేస్తున్న కార్మికుల అవగాహనలోపమే.. అయినప్పటికీ ఎటువంటి నష్టం జరగలేదు.

నయా సాల్‌కా జోష్

భద్రాచలం, జనవరి 1: జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఇందుకు ఏకంగా రూ. ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఇందులో సింహభాగం మద్యానిదే. ఆదివారం రూ. మూడు కో ట్లు, సోమవారం రూ. రెండు కోట్లు ఖర్చు చేశారని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

మద్యం అమ్మకాల జోరు

వేడుకల్లో మద్యం విక్రయాలు రోజువారీ కంటే 20 శాతం అధికంగా పెరిగింది. జిల్లాలోని 78 మద్యం దుకాణాల్లో రోజుకు మూడువేల మద్యం బాక్సులు అమ్ముడవుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ విక్రయాలు 20 శాతం అధికంగా ఉండటం విశేషం. డిసెంబరు నెలలో సైతం మద్యం విక్రయాలు అధికారుల అంచనాలను మించాయి. 2016 డిసెంబరు నెలతో పోల్చితే 2017 డిసెంబరులో విక్రయాలు భారీగా పెరగడం గమనార్హం. 2016లో 85,453 మద్యం బాక్సులు జిల్లాలో విక్రయించగా 2017లో 1,06,209 బాక్సులు విక్రయించారు. బీరు 2016 డిసెంబరులో 33,328 బాక్సులు విక్రయించగా 2017లో 48,296 బాక్సులను విక్రయించారు. 2016 డిసెంబరులో రూ.36.89 కోట్ల ఆదాయం మద్యం విక్రయాల ద్వారా రాగా 2017లో రూ.46.39 కోట్లకు పెరగడం విశేషం. 2016తో పోల్చితే 2017లో రూ.9.5 కోట్ల ఆదాయం పెరిగింది. ఇదిలా ఉండగా గత మూడు రోజులుగా డ్రంకెన్‌డ్రైవ్‌పై పోలీసులు విస్తృతంగా ప్రచారం చేయడంతో స్వల్ప సంఖ్యలో కేసులు నమోదయినట్లు పోలీసు అధికారులు పేర్కొం టున్నారు. కాగా సుప్రీంకోర్టు నిబంధనల అమలుతో జాతీయ రహదారుల పక్కన మద్యం దుకాణాల జాడ లేకపోవడంతో ప్రధాన రహదారులపై మద్యం బాబుల హడావుడి తగ్గింది. ఇక మాంసం, కేకులు, వస్త్రాల అమ్మకాలు కూడా జోరుగా సాగాయి. ఆదివారం, సోమవారం బేకరీ దుకాణాలు, రెస్టారెంట్లు కిటకిటలాడాయి. ఒక్కో రెస్టారెంట్‌లో సగటున 200 బిర్యానీ ప్యాకెట్లు అమ్మినట్టు సమాచారం. ఇక కేక్‌లు, వస్త్రాలు, గిఫ్ట్ ఆర్టికళ్ల అమ్మకాలు భారీగానే సాగాయి.

టీడీపీకి కార్యకర్తలే కొండంత అండ: తుళ్లూరి

అశ్వాపురం జనవరి 1: టీడీపీకి కార్యకర్తలే కొండంత అండ అని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. సోమవారం వర్తక కల్యాణ మండపంలో మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో టీడీపీ తిరుగులేని శక్తిగా అవతరిస్తుందన్నారు. కొందరు స్వార్థంతో పార్టీ మారుతున్నారని అటువంటి వారి గురించి పట్టించుకోనవసరం లేదన్నారు. సమావేశంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోలేటి భవానీశంకర్, ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, నియోజకవర్గ నాయకులు కంచేటి వెంకటేశ్వరరావు, జగదీశ్వర్‌రావు, కుచిపూడి బాబు, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి, నాయకులు సదర్‌లాల్, గణేష్, నాగభూషణం, ఎంపీటీసీలు నాగ, కృష్ణవేణి, సర్పంచ్‌లు శారద, అనిల్, కృష్ణారెడ్డి, తెలుగు మహిళా అధ్యక్షురాలు చంద్రకళ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్రహ్మయ్య

తేట తెలుగు

కనికరం = దయ

జిత్తు = మాయ

అర్కుడు = సూర్యుడు

మదం = గర్వం


పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి

1.మురళి 4. క్షామం

2. నివాసం 5. తటాకం

3. అప్పు 6. భారం



పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్థమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను చేధించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం ఛేధించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్లు రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....

సామెతలు

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్టు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!

దారి కనుక్కోండి




చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

- స్వామి వివేకానంద



పొడుపు కథలు

తోకలేని పిట్ట తొంభై ఆమడలు తిరిగింది.


ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.



కింది బొమ్మలోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest
పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరవు 5. చెరువు 6. బరువు
చెప్పగలరా? : ARTIST
పొడుపు కథలు : ఉత్తరం, చీపురు

భద్రాద్రికి భక్తుల తాకిడి

నూతన సంవత్సరవేళ రామయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు

భద్రాచలం, జనవరి 1: భద్రాచలంలో నూతన ఆంగ్ల సంవత్సర వేళ తొలిరోజున అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామునుంచే భక్తులు స్వామివారి దర్శనానికి క్యూలైన్లో బారులుతీరారు. స్వామి వారి నిత్యకల్యాణ సేవలోనూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం నిత్యన్నదాన పథకానికి భద్రాచలానికి చెందిన జి.వెంకటసత్యనారాయణ-సాయిలక్ష్మీకుమారి దంపతులు రూ.51,116 విరాళం అందజేయగా బ్రహ్మదేవర విజయకుమార్-కస్తూరి దంపతులు 800 గ్రాముల వెండి పళ్లేన్ని స్వామివారికి సమర్పించారు.

శ్రీరామదూత మండపంలో రాపత్తు సేవ

శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవల్లో భాగంగా సోమవారం స్వామివారికి శ్రీఅభయాంజనేయ స్వామి వారి ఆలయం ప్రాంగణంలోని శ్రీరామదూత మండపంలో రాపత్తు సేవ నిర్వహించారు. తొలుత స్వామి వారిని అందంగా అలంకరించి అనంతరం స్వామి వారికి తిరువీధిసేవ నిర్వహించారు. మంగళవారం తాత గుడిలోని గోవింద మండపంలో రాపత్తుసేవ నిర్వహించనున్నారు.



భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్లు



నిత్యకల్యాణంలో పాల్గొన్న భక్తులు, ఇన్‌సెట్‌లో స్వామివారు


కలెక్టర్‌కు పోలీస్ అధికారుల శుభాకాంక్షలు


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సమాచార శాఖ అధికారి ఎం.శ్రీనివాస్


మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఖమ్మం జిల్లా కలెక్టర్, సీపీ

మంత్రి తుమ్మలకు ఖమ్మం కలెక్టర్, సీపీ శుభాకాంక్షలు

ఖమ్మం కలెక్టరేట్, జనవరి 1: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం జిల్లా కలెక్టర్ లోకేష్‌కుమార్, సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం నగరకమిషనర్ సందిప్‌కుమార్ ఝూ, శిక్షణ కలెక్టర్ హన్మంత్‌కొడింబా, జిల్లా ఖజానాశాఖ డిప్యూటీ డైరెక్టర్ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

మంత్రి తుమ్మలకు ఖమ్మం జిల్లా అధికారులు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎన్నెస్పీ ఈఈ మంగళపూడి వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ ఎస్ఈ ధర్మానాయక్‌తో పాటు ఈఈ స్వర్గం నర్సింహారావు, సీతారామ ప్రాజెక్టు ఎస్ఈ తన్నీరు నాగేశ్వరరావు, టీఎన్జీవో, ఉద్యోగుల కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటపతిరాజు, రవీంద్రప్రసాద్ తదితరులున్నారు.

ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం సీపీ తఫ్సీర్ ఇక్బాల్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా భద్రాద్రి జిల్లాలో ఎస్పీ అంబర్ కిషోర్‌ఝా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.


మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ


కేక్ కట్ చేస్తున్న ఎస్పీ అంబర్ కిషోర్‌ఝా


కేక్ కట్ చేస్తున్న ఖమ్మం సీపీ తఫ్సీర్ ఇక్బాల్

సాగుకు 24 గంటల

విద్యుత్ విజయం

- వ్యవసాయానికి 24గంటల పవర్ సక్సెస్
- ఉమ్మడి జిల్లాలో రూ.24 కోట్లతో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణాలు
- విద్యుత్ ప్రమాదాలకు చెక్..
- రైతుల్లో ఆనందం



కొత్తగూడెం/ఖమ్మం కమాన్‌బజార్ జనవరి 1: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ విధానం విజయవంతమైంది. డిసెంబర్31 రాత్రి నుంచి వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను ప్రారంభించింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం విజయవంతం కావటంతో అధికారుల్లో, రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం రైతులకు నూతన సంవత్సర కానుక ఇచ్చినట్టు సగర్వంగా చెప్పుకుంటోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 24గంటల విద్యుత్ సరఫరాతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వ్యవసాయానికి విద్యుత్‌ను 7గంటలు మాత్రమే అందించేవారు. దానిని రెండు భాగాలుగా చేసి పగలు నాలుగు గంటలు, రాత్రి 3గంటలు విద్యుత్ సరఫరా చేసేవారు. రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరాతో ప్రమాదాలు, పాముకాటుతో ఎంతోమంది రైతులు మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరవిద్యుత్ అందించేందుకు అన్నిరకాల చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో గతేడాది 24 గంటల విద్యుత్ సరఫరా అందిస్తున్నప్పటికి భూగర్భజలాలు లేని కారణంగా రైతులే నిరంతర విద్యుత్ వద్దని చెప్పారు. గతేడాది వర్షాలు బాగా పడడంతో భూగర్భజలాలు పెరిగాయి. దీంతో ఆదివారం రాత్రినుంచి ప్రారంభం అయిన నిరంతర విద్యుత్ విజయవంతంగా సాగుతోంది. దీంతో రైతుల్లో ఆనందం పెల్లుబికింది.

ఉమ్మడి జిల్లాలో 24 కోట్లతో..
ఎనిమిది సబ్‌స్టేషన్ల నిర్మాణాలు

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించటానికి ప్రభుత్వం రూ.24కోట్లతో నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణాలు చేపట్టారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో వ్యవసాయానికి, అవసరమయ్యే విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా పనులను వేగవంతం చేశారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు గతేడాదే అన్ని సిద్ధం చేసుకున్నారు. అందులో భాగంగానే కొదుమూరు, హైదర్‌సాయిపేట, కొంగర, లచ్చగూడెం, గుండెపుడి, లక్ష్మినర్సింహాపురం, పాతిరెడ్డిపాలెం, పాపకొల్లు ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టారు. వీటితోపాటు తొమ్మిది పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరుకాగా, ఐదు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు పూర్తయ్యింది. మిగతా నాలుగు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. లోవోల్టేజి సమస్యలు తలెత్తకుండా 86 కెపాసిటర్లను ఏర్పాటు చేశారు.



దరఖాస్తు చేసుకున్న వెంటనే
విద్యుత్ కనెక్షన్

వ్యవసాయరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. రైతులు కోరిన వెంటనే సర్వీసును అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే కనెక్షన్లు ఇస్తున్నారు. దీంతో రోజుకురోజు విద్యుత్ కనెక్షన్లు పెరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలో 89,018 కనెక్షన్లు ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 34,522 కనెక్షన్లు ఉన్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో 30,175 కనెక్షన్లు ఇచ్చామని, 2017-18 సంవత్సరంలో ఇప్పటి వరకు 4,887 కనెక్షన్లు అందించామన్నారు. ఇంకా అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకున్న వెంటనే కనెక్షన్ అందించటానికి సిద్ధంగా ఉన్నామని టెక్నికల్ డీఈ రామారావు తెలిపారు.

కరెంట్ ఇచ్చినా..
బోర్లలో నీళ్లు ఉండాలిగా..
మూడ్ రాందాస్, రైతు కోమటపల్లి

ప్రభుత్వం 24గంటలు కరెంట్ ఇచ్చిన బోర్లలో నీళ్లు ఉండాలిగా.. నిరంతర కరెంట్‌తో భూగర్భ జలాలు తగ్గిపోవచ్చు. భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడవచ్చు. 24గంటలు కాకుండ నిరంతరం 12గంటలు పగటిపూట ఇస్తే సరిపోతుంది.



అంతరాయం
లేకుండా చూడాలి..
పువ్వాల పవిత్రన్, రైతు, ములకలపల్లి

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం. కానీ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి. 24 గంటల విద్యుత్ ఉన్నా రైతులు అవసరం మేరకే ఉపయోగించుకుంటారు.



భూగర్భజలాలు
అడుగంటిపోయే ప్రమాదం
బాణోత్ చిన్నా, రైతు, మాచినేనిపేటతండా

సాగుకు 24గంటల కరెంటు మంచిదే అయినా.. విద్యుత్ మోటార్లు తరుచూ నడవడంతో భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం చెప్పినట్టు ఆటోస్టార్టర్లను తొలగిస్తే... విద్యుత్ ట్రిప్ అయిన ప్రతీసారి రైతులు పొలాల వద్దకు వెళ్లాల్సి వస్తుంది. ఇది కొంత ఇబ్బందే.




సాగునీటి కష్టాలు తీరినట్టే..
చిలుకూరి నరసింహారావు, రైతు,
వినోభానగర్

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతరాయంగా 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతులకు సాగునీటి కష్టాలు తీరినట్టే.. నీటి తడులకోసం పంటచేల వద్ద పడిగాపులు కాయాల్సి అవసరంలేదు. సీఎం కేసీఆర్ రైతుల ఇబ్బందులను గుర్తించి నిరంతరాయంగా వ్యవసాయానికి విద్యుత్‌ను అందిస్తుండడం సంతోషదాయకం.



విద్యుత్ వినియోగం పెరిగింది
రమేష్, ఎస్ఈ, ఎన్పీడీసీఎల్

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందించటంలో సక్సెస్ అయ్యాం. నిరంతర విద్యుత్ అందించటం ద్వారా వినియోగం పెరుగుతోంది. ప్రస్తుతం 300 మెగా యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతుంది. 24గంటల విద్యుత్ అందించటం ద్వారా అదనంగా 80మెగా యూనిట్లు ఖర్చు అవుతుంది. రైతులు ఎక్కువగా పగటి పూటే విద్యుత్ వినియోగిస్తారు. దీంతో కొన్నిచోట్ల లోవోల్టేజి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అవసరం ఉన్న చోట మరికొన్ని కెపాసిటర్లు ఏర్పాటు చేస్తాం. ఇంకా అదనంగా కనెక్షన్లు పెరిగినా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తాం. అయితే రైతులు వెంటనే ఆటోస్టార్టర్లు తొలగించాలి. లెకుంటే విద్యుత్ వృథా అవుతుంది. నిరంతర విద్యుత్ అందిస్తున్న సమయంలో స్టార్టప్‌లతో పనిలేదు. స్టార్టర్లు తొలగించని రైతులు వెంటనే వాటిని తొలగించాలి.



రాత్రిపూట
కష్టాలు తప్పాయి
ఎర్రా వెంకటరెడ్డి

గతంలో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో అర్థంకాని పరిస్థితి ఉండేది. చేతికి వచ్చిన పంటలు నీళ్లు లేక ఎండిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. నీళ్ల కోసం అర్ధరాత్రి, అపరాత్రి అనే తేడా లేకుండా చేనువద్దే కాపలా ఉండేవాళ్లం. ఇప్పుడు 24గంటల విద్యుత్ అందించటం ద్వారా పూర్తిస్థాయిలో పగటిపూటే విద్యుత్‌ను వినియోగించుకుంటాం. దీంతో రాత్రి కష్టాలు తప్పినట్టే.



ప్రభుత్వానికి రుణపడి
ఉంటాం:
భాగం కోటేశ్వరరావు

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. గతంలో పొలాలకు నీళ్లు కట్టాలంటె అనేక కష్టాలు పడేవాళ్లం. వచ్చే మూడుగంటలు వృథా కాకుండా ఉండేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. రాత్రి సమయాల్లో ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని పొలాలకు వెళ్లే వాళ్లం.




రెండు
పంటలు పండించొచ్చు..
గోదా సత్యం, రైతు చంద్రుగొండ

24 గంటల విద్యుత్ ద్వార బోర్ల పరిధిలో రెండు పంటలు పండించవచ్చు. రాత్రి సమయంలో పొలానికి వెళ్లాల్సిన అవసరం లేదు. ఖరీఫ్ సీజన్‌లో వరి పంట వేసుకున్న రబీ సీజన్‌లో కూరగాయల సాగు చేసుకోవచ్చు.



12 గంటలు చాలు..
గాడి తిరుపతిరెడ్డి, రైతు, ములకలపల్లి

వ్యవసాయానికి నిరంతరంగా పగలు 12 గంటల విద్యుత్ ఇస్తే చాలు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఇస్తే చాలు. దీని వల్ల రైతులకు, భూగర్భ జలాలకు మేలు జరుగుతుంది.



కొత్తగూడెం

మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నాయకులు

కొత్తగూడెం అర్బన్, జనవరి 1: రాష్ట్ర రోడ్డు, భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ కార్పొరేషన్‌కు అధిక మొత్తంలో నిధులు విడుదలయ్యేలా చూడాలని వెంకటేశ్వరరావు తుమ్మలకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాసాని నాగ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

అంబరాన్నంటిన సంబురాలు

- కొత్త ఏడాదికి ఘన స్వాగతం
- యువతీయువకుల కేరింతలు
- ఇళ్ల ముంగిట రంగవల్లులు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- దేవాలయాల్లో సందడి



నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న టీఎన్‌జీఓఎస్ సభ్యులు

కొత్త సంవత్సర ఆగమన వేడుకలు డివిజన్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వేకువజాము వరకు న్యూఇయర్ వేడుకలు అంబరాన్ని అంటాయి. యువకులు, చిన్నారులు కేరింతలు కొడుతూ బాణ సంచాలు కాలుస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రహదారులపై నృత్యాలు చేస్తూ..బైకులపై తిరుగుతూ హ్యాపీ న్యూఇయర్ అంటూ తమ సంతోషాన్ని చాటుకున్నారు. పలు చోట్ల 2018తో కూడిన కేక్‌లను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. మహిళలు కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఇళ్ల ముంగిట రంగ వల్లులను తీర్చి దిద్దారు. అర్ధరాత్రి నుంచే చర్చిల్లో క్రైస్తవులు ఏసును స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్‌లను కట్ చేసి నూతన సంవత్సరం వేడుకలను జరుపుకున్నారు. యువతి, యువతులు నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ అలరించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ ఆలయాల్లో సందడి నెలకొంది.

–జూలూరుపాడు

చుంచుపల్లి: నూతన సంవత్సరంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని టీఎన్‌జీఓఎస్ జిల్లా అధ్యక్షులు సగం వెంకట పుల్లయ్య అన్నారు. సోమవారం పోస్టాఫీస్ సెంటర్‌లోగల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో డీటీవోగా ఉద్యోగోన్నతి పొందిన ఏవో కృష్ణారెడ్డి, ఇటీవల డాక్టరేట్ పొందిన చిన్నప్పయ్యను సన్మానించారు.

● ఎంపీ క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో బూడిదగడ్డ వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహించారు. వృద్ధులతో కేక్ కట్‌చే యించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ క్యాంపు కార్యాలయ కొత్తగూడెం ఇన్‌చార్జి కొదమసింహం పాండురంగాచార్యులు, నాయకులు కందుల సుధాకర్‌రెడ్డి, పులి రాబర్ట్ రామస్వామి, లక్కినేని వెంకటసాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక మేదరబస్తీలోగల యెహోవా షాలెం మందిరంలో నూతన సంవత్సర వేడుకల్లో కొత్తగూడెం త్రీ టౌన్ సీఐ షుకూర్ ,33వ వార్డు మునిసిపల్ కౌన్సిలర్ సుందర్‌రాజు సత్యభామ, 25వ వార్డు కౌన్సిలర్ ధరావత్ బాలాజీ, నీలావతి, చర్చి పాస్టర్ మహిమ జ్యోతి, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

● నూతన సంవత్సరం ప్రారంభరోజున ఎస్పీ అంబర్ కిషోర్ ఝా రుద్రంపూర్ శివాలయంలో ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. ఆయన వెంట టూ టౌన్ సీఐ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు లట్టి జగన్మోహన్, గూడెల్లి యాకయ్య, బిక్షపతి, వెంకన్న తదితరులున్నారు.

వన్‌టౌన్‌లో..

కొత్తగూడెం క్రైం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వన్‌టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కన్నం కుమారస్వామి కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్‌ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



జూలూరుపాడులో ముగ్గు వేస్తున్న వనితలు



వేడుకల్లో పాల్గొన్న సీఐ షుకూర్



వృద్ధాశ్రమంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కొదమసింహం పాండురంగాచార్యులు

వైభవంగా శ్రీనివాసుని కల్యాణం

కొత్తగూడెం సాంస్కృతికం,జనవరి1: శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం సోమవారం శ్రీనగర్ కాలనీలోని శ్రీ చండీ పీఠంలో వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణ నడుమ కన్నుల పండువగా సాగింది. కళ్యాణ క్రతువును పండి తులు దండిబొట్ల కుమారశర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు కొల్లు పద్మ, కొయ్యాడ నగేష్‌తోపాటు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

కొత్తగూడెం అర్బన్, జనవరి 1: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జలగం వెంకటరావు తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి. వెంకటేశ్వరరావు, బి. రవి, సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల నాయకులు శ్రీరాం, గుణిరాం, స్వామి, కే. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బి. రత్నం పాల్గొన్నారు.

వ్యవసాయ క్యాలెండర్ ఆవిష్కరణ

వ్యవసాయశాఖ క్యాలెండర్‌ను అధికారిణి కరుణ శ్రీ ఎమ్మెల్యే చేతుల మీదుగా వ్యవసాయ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులు ఎమ్మెల్యే జలగం వెంకటరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కొత్తగూడెం ఆర్డీవో రవీంద్రనాథ్, డీఎస్పీలు అలీ, శ్రీనివాసులు సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు ఉన్నారు. ఆర్టీఏ ఇన్‌చార్జి అధికారి కృష్ణారెడ్డి, డీపీఆర్‌వో శ్రీనివాస్, భద్రాచలం ఆర్టీఏ అధికారి వెంకట పుల్లయ్య, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులున్నారు.

సహకార సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జూలూరుపాడు: ప్రభుత్వం రైతులకు సహకార సంఘాల ద్వారా రుణాలను అందించడంతో పాటు, అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ అధ్యక్షుడు పిజి.కృష్ణమూర్తి కోరారు. సోమవారం జూలూరుపాడు డీసీసీబీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మేనేజర్ పాముల మంగయ్య, స్టాఫ్ అసిస్టెంట్ శివరామకృష్ణ, సీఈవో జి.వెంకటేశ్వర్లు, సిబ్బంది నరేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్: శ్రీ కనకదుర్గా దేవస్థానం (పెద్దమ్మతల్లి) నూతన సంవత్సరక్యాలెండర్‌ను సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఆవిష్కరించారు. భక్తులు గిరిష్ ముక్తేవి, క్వాలిటి ప్రింటర్స్ బైండర్స్ కిరణ్‌లు అమ్మవారి పేరుతో క్యాలెండర్లను ముద్రించి ఉచితంగా అందచేశారు. జిల్లా ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే





పీఆర్‌టీయూ, వ్యవసాయశాఖ క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జలగం



క్యాలెండర్‌ను అందజేస్తున్న సొసైటీ అధ్యక్షుడు కృష్ణమూర్తి

కొత్తగూడెం

పాల్వంచ - లక్ష్మీదేవిపల్లి - చుంచుపల్లి - సుజాతనగర్ - జూలూరుపాడు

వన్‌టౌన్ సీఐగా కుమారస్వామి బాధ్యతలు

కొత్తగూడెం క్రైం, జనవరి 1: కొత్తగూడెం వన్‌టౌన్ సీఐగా కన్నం కుమారస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మణుగూరు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కుమారస్వామి ఉద్యోగోన్నతిపై బదిలీ జరిగింది. 2003లో ఏపీఎస్‌పీ కానిస్టేబుల్‌గా పోలీస్‌శాఖలోకి ప్రవేశించారు. 2006లో సివిల్ కానిస్టేబుల్‌గా 2009లో ఎస్ఐ ఎంపికయ్యారు.



అవీ..ఇవీ..



మునిసిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం,జనవరి1: కొత్తగూడెం మునిసిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని, అతని అక్రమాలపై విచారణ జరపాలని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూముల పేరుతో ప్రైవేట్ భూముల్లో బోర్డులు ఏర్పాటు చేయించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ పట్టాలు జాప్యం కారణంగానే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా వెంటనే క్రమబద్ధీకరణ పట్టాలను అందజేయాలన్నారు. ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకొని కమిషనర్‌ను ఈ నియోజకవర్గం నుంచే బదిలీచేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ నాయకులు కంచర్ల గోపాలకృష్ణ, రావి రాంబాబు, గుగులోతు కృష్ణ, పాల్గొన్నారు. అంతకు ముందు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్‌కట్ చేశారు.

హస్టల్ విద్యార్థులకు సామగ్రి పంపిణీ

పాల్వంచ టౌన్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పట్టణంలోని బీసీ హస్టల్ విద్యార్థులకు బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్టడిమెటీరియల్, పరీక్ష ప్యాడ్లు అందచేశారు. నూతన సంవత్సర వేడుకలను హస్టల్ విద్యార్థుల మధ్య కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సురేందర్ మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణను పాటిస్తూ స్టడీ మెటిరియల్‌ను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. బీసీ హస్టల్ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు బుడగం రవికుమార్, దుబ్బా చెన్నమళ్ళ, ప్రధాన కార్యదర్శి పగిళ్ల వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, తోట మల్లేశ్వరరావు, శ్రీను, జమాల్‌సైదులు, బాడిస శంకర్‌రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఇంటికి మరుగుదొడ్డి ఉండాలి

[ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ]

- మండల వ్యాప్తంగా 3,500 మంజూరు
- కొంత ఆలస్యమైనా బిల్లులు ఆగవు
- ఎంపీడీవో భారతి

జూలూరుపాడు, జనవరి 1: గ్రామాలలో ప్రతిఇంటికీ మరుగుదొడ్డి ఉండాలని, ఈ మేరకు నిర్మాణాలను చేపట్టి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో బి.భారతి తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో ఈజీఎస్, సాక్షర భారత్, పంచాయతీ సిబ్బందితో పాటు, సెర్ప్ సిబ్బంది పర్యటించి మరుగుదొడ్లను నిర్మించుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించి లబ్దిదారులను చైతన్య పరిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆమెతో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ...

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎంతమందికి మరుగుదొడ్లు మంజూరయ్యాయి...?

ఎంపీడీవో: స్వచ్ఛభారత్ మిషన్, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా 12 పంచాయతీల పరిధిలో 3,500ల మందికి ప్రభుత్వం మరుగుదొడ్లను మంజూరు చేసింది. ఇప్పటి వరకు 1500ల మంది నిర్మాణాలను పూర్తి చేయగా, మరో 800ల మందికి సంబం.ధించి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. 1200 దొడ్ల పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి: బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరగడానికి కారణాలు ...?

ఎంపీడీవో: సాంకేతిక కారణాలతో కొన్ని రోజుల క్రితం వరకు జాప్యం జరిగింది. ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారమైంది. లబ్ధిదారులు బేస్ మట్టం నిర్మాణాన్ని చేపట్టగానే ఒక బిల్లు, పూర్తి చేసిన తరువాత మరొక బిల్లును మంజూరి చేయడం జరుగుతుందన్నారు.

ఆంధ్రజ్యోతి: మరుగుదొడ్డి నిర్మాణానికి ఎంత మంజూరి చేస్తున్నారు....?

ఎంపీడీవో: ఒక్కొక్కరికి రూ.12 వేలను అందజేస్తోంది. రెండు విడతల్లో బిల్లులిస్తాం

ఆంధ్రజ్యోతి: ఉపాధి పనులు ఎప్పటి నుంచి ప్రారంభమౌతాయి...?

ఎంపీడీవో: ఇప్పటికే కొన్ని పంచాయతీల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయి. రెండు రోజుల్లో అన్ని పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. పని కావాలని కోరినట్లు అయితే వారికి వెంటనే పనులను కల్పించడం జరుగుతుంది.



విద్యుత్ కార్మికులకు ఇంక్రిమెంట్లు



జెన్‌కో సీఎండీకి అభినందనలు తెలుపుతున్న 1104 నాయకులు



సంబురాలు చేసుకుంటున్న విద్యుత్ ఉద్యోగులు

పాల్వంచ,జనవరి1: నూతన సంవత్సరం సందర్భంగా జెన్కో విద్యుత్ ఉద్యోగులకు ప్రభుత్వం ఇంక్రిమెంట్‌ను ప్రకటించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటనతో కేటీపీఎస్ కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈమేరకు తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జెన్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అధ్యక్షుడు పద్మారెడ్డి ఆధ్వర్యంలో కేటీపీఎస్ నాయకులు, సంఘ జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ సంగెం సుధీర్‌తో పాటు నాయకులు సీఎండీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ సరఫరాకు సహకరిస్తున్న జెన్కో సీఎండీని ముఖ్యమంత్రి కేసీఆర్ అభినందించినట్టు నాయకులు పాల్వంచలో విలేకరులకు తెలిపారు, ఈకార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం నిర్ణయం పట్ల కేటీపీఎస్ 1104 నాయకులు టీ అంజయ్య, కేశబోయిన కోటేశ్వరావు, పెద్దపాక సత్యం, కంటె రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం
- చారుగండ్ల రమేష్, టీఆర్‌వీకేఎస్ జెన్కో అధ్యక్షుడు

విద్యుత్ ఉత్పత్తికి తమ చెమటను ధారపోస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇంక్రిమెంట్ ప్రకటించటం హర్షనీయమని టీఆర్‌వీకేఎస్ జెన్కో అద్యక్షుడు రమేష్ అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల పక్షాన నిలిచిన ప్రభుత్వానికి, జెన్కో సీఎండీకి కృతజ్ఞతలు తెలిపారు

కేటీపీఎస్‌లో నూతన వత్సర వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

పాల్వంచ,జనవరి1: పాల్వంచ-కేటీపీఎస్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జెన్కో అతిథి గృహంలో జరిగిన వేడుకల్లో జెన్కో ప్రాజెక్టు డైరెక్టర్ రాధాకృష్ణ ముఖ్యఅతిధిగా హాజరై కేక్ కట్ చేశారు. వివిధ కార్మికసంఘాల నాయకులు, కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులు నూతన సంవత్సరంలో మరింత సమష్టిగా పనిచేసి పురోగతికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఏడోదశ నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తిచేసి హామీని నిలబెట్టుకోవాలన్నారు. 2018లో మరిన్ని కొత్త ప్రాజెక్టుల సాధనకు కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కేటీపీఎస్ వోఅండ్ఎం, 5,6దశలు, ట్రైనింగ్ సెంటర్‌ల చీఫ్ ఇంజనీర్లు జాటోత్ సమ్మయ్య, టీఎస్ఎన్ మూర్తి, భూక్యా బిచ్చన్న, 1535 రాష్ట్ర అధ్యక్షులు ఎంఎ వజీర్, మాల ఉద్యోగుల జెన్‌కో అధ్యక్షులు బూర్గుల విజయభాస్కర్, కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు.

వారంలో గ్రామశాఖ కమిటీలు

- వైరా నియోజకవర్గ సీపీఐ నేత లాల్‌సింగ్

జూలూరుపాడు, జనవరి 1: వైరా నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లోని ఏడో తేదీ నాటికి సీపీఐ గ్రామ శాఖ కమిటీ నియామకాలు పూర్తి చేయాలని ఆ పార్టీ వైరా నియోజకవర్గ నాయకుడు బాణోత్ లాల్‌సింగ్ అన్నారు. సోమవారం జూలూరుపాడులో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గ్రామ శాఖలు పూర్తి అయిన తరువాత మండల కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. సీపీఐ ఎదుగుదలకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచకపాలన సాగుతుందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. నేటికి రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం అందించ లేదని, డబుల్ ఇళ్లను నాశిరకంగా నిర్మిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, షేక్ నాగూల్‌మీరా, యల్లంకి మధు, నాయకులు చింతా స్వరాజ్‌రావు, జనార్ధన్, సీతయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, మేరావలి పాల్గొన్నారు.



సభ్యత్వాన్ని అందజేస్తున్న లాల్ సింగ్

అవీ..ఇవీ



సర్వీస్ లింక్‌డ్ ఉద్యోగోన్నతులు

ఇల్లెందు టౌన్, జనవరి1: సింగరేణి ఉపరితలంలో ఎనిమిదేళ్ల సర్వీస్ పూర్తిచేసిన కార్మికులకు సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్లు(ఎస్ఎల్‌పీ) కల్పిస్తున్నట్లు జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ, ఎస్‌వోటూ జీఎం సుబ్బారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్ ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రమోషన్లను ఏరియాలోని గనులు, అన్ని విభాగాలకు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ సీహెచ్. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



డిసెంబరులో 113 శాతం ఉత్పత్తి

మణుగూరురూరల్, డిసెంబర్ 1: మణుగూరు ఏరియాకు డిసెంబర్ కు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 5.84 లక్షల టన్నులు కాగా 6.6 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 113 శాతం సాధించామని ఏరియా జీఎం నర్సింహారావు అన్నారు. తన కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ ఏడాది లక్ష్యాన్ని సాధించడంలో మణుగూరు ఏరియా ముందుందన్నారు. ఓసీ-2 ఓబిని వెలికితీయడంలో లక్ష్యంలో 84 శాతం సాధించామన్నారు. 7.6 లక్షల టన్నుల బొగ్గును రవాణ చేశామన్నారు. అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులు సమిష్టిగా పనిచేసి ఉత్పత్తిలో ముందుకు పోవడంపట్ల వారిని అభినందించారు. ఎస్వోటు జీఎం ఎం సురేష్, పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, డీజీఎంలు పాల్గొన్నారు.

5న తెలంగాణ స్థాయి బాడీబిల్డింగ్ పోటీలు

కొత్తగూడెం అర్బన్, జనవరి 1: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు ఐదో తేదిన జరుగుతాయని ఉమ్మడి జిల్లాల బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన బాడీబిల్డర్స్ నేరుగా రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.మరిన్ని వివరాలకు 99895 21531నెంబరులో సంప్రదించాలన్నారు.


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియచేస్తున్న దృశ్యం



కేక్‌కట్ చేసి డీఎస్పీకి తినిపిస్తున్న ఎస్పీ అంబర్‌కిషోర్ ఝా


స్వగృహంలో కేక్ కట్ చేస్తున్న మాజీమంత్రి వనమా

ఘనంగా నూతన వేడుక

కొత్తగూడెం, పాల్వంచలో కొత్త సంవత్సర ఆగమన వేడుకలు ఘనంగా జరిగాయి. అధికారులు, యువజన , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీలనాయకులు వేడుకల సందర్భంగా కేకులు కట్ చేసి సంబురాల్లో పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

పాల్వంచ టౌన్, జనవరి 1: రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్య మని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. 2018 నూతన సంవత్సర ప్రారంభం వేడుకలు ఆయన నివాసగృహంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్య క్రమంలో సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మహిపతి రామలింగం, వనమా రాఘవేందర్‌రావు, ఎన్‌వీఆర్‌కే. ఆచార్యులు, బందెల శ్రీనివాస్, కొత్వాల శ్రీనివాస్, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, గంధమళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


కేక్‌కట్ చేసి అభిమానికి కేక్ తినిపిస్తున్న ఎడవల్లి



టీడీపీ రాష్ట్ర కార్యదర్శికి కేక్‌తినిపిస్తున్న ఎస్సెన్ అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి..: ఎడవల్లి కృష్ణ

కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని తద్వారా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో సత్తా చాటాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని ఆయన నివాస గృహంలో జరిగిన కార్యక్రమంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. నాయకులు ఉట్కూరి వసంతరావు, నవతన్, చాంద్‌పాషా, అక్కినేని శ్రీను, కాపా శ్రీను, ఉండేటి ఏసుపాదం పాల్గొన్నారు.

టీడీపీతోనే ప్రజలు..: రాష్ట్ర కార్యదర్శి కాపా కృష్ణమోహన్

తెలుగుదేశం తోనే కార్యకర్తలు, అభిమానులు ఉన్నారని, ప్రజలకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర కార్యదర్శి కాపా కృష్ణమోహన్ అన్నారు. నూతన సంవత్సరం వేడుకలను పాల్వంచలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వీరమాచినేని రత్నాకర్, కత్తి శ్రీనివాసరావు, వడ్డమూడి పూర్ణచందర్‌రావు, పాటిబండ్ల అభినవ్, కుటుంబరావు, కట్టా శ్రీధర్, నెహ్రూ, లక్ష్మీపతి, శ్రీను, భాగం బాబు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ కార్యాలయం వద్ద మండల రైతు సమన్వయసమితి కార్యదర్శి కిలారు నాగేశ్వరరావు కేక్‌కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు దొప్పలపూడి సురేష్‌బాబు, కాపర్తి వెంకటా చారి, మల్లెల రవిచంద్ర, నాగమల్లేశ్వర రావు, నల్లమల సత్యం, శిరసాని రమణ, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

●పట్టణ టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు రాజుగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కలెక్టర్, జేసీని కలిసిన రెవెన్యూ అధికారులు

నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జేసీ రాంకిషన్‌ను తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి సోమవారం కలిసి బొకేను అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శంకర్, భద్రునాయక్, ధనియాల వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జలసూత్రం భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

కొత్తగూడెం క్రైం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అంబర్‌కిషోర్ ఝా ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. నూతన సంవత్సరం కావడంతో జిల్లాలోని పలువురు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఎస్పీ కార్యాలయానికి విచ్చేసి ఎస్పీ అంబర్‌కిషోర్ ఝాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇదే రోజు ఆయన పుట్టినరోజు కూడా కావడంతో ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎస్పీ ఝా కట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అంబర్‌కిషోర్ ఝా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జిల్లాలోని పోలీసులు మరింత అంకుటితదీక్షతో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ సునిల్‌దత్, అడిషనల్ ఎస్పీ రవీందర్, డీఎస్పీ ఎస్ఎం.అలీ, సీఐలు షుకూర్, శ్రీనివాస్, కన్నం కుమారస్వామి, ఎస్బీ సీఐ సుబ్బారావు, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, వన్‌టౌన్ ఎస్ఐలు తిరుపతి, అంజయ్య, వరుణ్‌ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

● గాంధీపథం ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝా, భద్రాచలం ఏఎస్పీ పావురాలను ఎగురవేశారు. వేడుకలకు హాజరైన ఎస్సీఎస్టీ హాస్టల్ విద్యార్థులు ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝాను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీపథం నాయకులు చింతలచెర్వు గిర్ధం, జ్ఞాన వినోదిని, పి. లక్ష్మి, ఎల్జిబెత్ ఎర్నస్ట్ పరిదా, విద్యార్థినీలు పాల్గొన్నారు.


కిలారుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

భూగర్భ గనుల్లో ఉత్పత్తి పెంచాలి

8 అధికారుల సమీక్ష సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు


మాట్లాడుతున్న డైరెక్టర్లు

కొత్తగూడెం అర్బన్, జనవరి1: సింగరేణి భూగర్భ గనుల్లో పని తీరును మెరుగు పర్చుకోవాలని ఉత్పత్తి, ఉత్పాదకత పెంచి, రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ఆపరేషన్స్) చంద్రశేఖర్, డైరెక్టర్ ఈఅండ్ఎం శంకర్ కోరారు. సోమవారం కొత్తగూడెం ఏరియాలోని భూగర్భ గనుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భూగర్భ గనుల్లో ఉత్పత్తి వ్యయం తగ్గించాలని సూచించారు. పోటీమార్కెట్లో నిలదొక్కుకోవ డానికి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచీకరణసందర్భంగా బొగ్గుకు మార్కెట్‌లోమంచి డిమాండ్ ఉందని, ఇతర సంస్థల పోటీని తట్టుకోవాలన్నారు. నాణ్యమైన బొగ్గుతోనే మార్కెట్లో డిమాండ్ పెరుగుతుందన్నారు. ఇటీవల సంస్థ భూగర్భ గనుల్లో పని చేసే మూడు ఆధునీకరణ ఎల్‌హెచ్‌డీ యంత్రాలను కొనుగోలు చేసి కొత్తగూడెంలోని పీవీకే 5 ఇంక్లైన్‌లో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కంపెనీ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడానికి అధికారులు, కార్మికులు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ జీఎంలు రుషేంద్రుడు టీవీ.రావు, కేవీ. రమణమూర్తి, ఏజీఎం కేవీవీ. సత్యనారాయణ, ఏజెంట్లు బైద్యా, జీపీ.రావు, సేఫ్టీ ఆఫీసర్ కేజీ తివారి, డీజీఎం జ్యోతి, మేనేజర్లు శ్రీనాథ్, కనకయ్య, ప్రకాశరావు, శేషశ్రీ, సెక్యూరిటీ అధికారులు, ఫిట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ కాప్ మొబైల్ యాప్ ప్రారంభం

కొత్తగూడెం క్రైం, జనవరి 1: నేరాలను అత్యంగా వేగంగా అరికట్టేందుకు సహాయపడే ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ డీజీపీ మహేందర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పోలీసు సేవలు విస్తృత పరిచేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. టెక్నికల్ పోలీసింగ్ వైపు ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలన్నారు. ఈ యాప్ సహాయంతో కీలక ఆధారాలు, పలు కేసుల రిఫరెన్సులతో పాటు పోలీసు వ్యవస్థను అనుసంధానం చేసుకోవచ్చన్నారు. సహాయసహకారాలతో పాటు నేరాలను అదుపు చేయడానికి ఉపయోగపడుతుందని వివరించారు.

అనాథ చిన్నారులకు చేయూత

ఇల్లెందురూరల్,జనవరి1: నూతన సంవత్సరం సందర్భంగా ఇల్లెందు కోల్ ట్రాన్స్‌పోర్ట్ గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం హన్మంతులపాడు అనాథాశ్రమ చిన్నారులకు బియ్యం అందించారు. కార్యక్రమంలో నక్క డానియల్, ఆళ్ళ నాగేశ్వర్‌రావు, జేవీ. సురేష్, బీ. గోడయ్య, కే. దేవేందర్, ఎండీ. అమీర్‌పాషా, వేణు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా 'నూతన' వేడుకలు

● 2018కి స్వాగతం పలుకుతూ పట్టణంలో సంబురాలు ● చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు

● వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ రమ, పలు పార్టీల నాయకులు



కోయగూడెంలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



సింగరేణి జీఎం కార్యాలయంలో..



న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ

ఇల్లెందు,జనవరి1: నూతన సంవత్సర వేడుకలు ఇల్లెందు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఆడ, మగా, చిన్నా పెద్దా తేడా లేకుండా నూతన సంవత్సర స్వాగత వేడుకలు నిర్వహించారు. మహిళలు తమ ఇళ్ల ముంగిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి సంబరాలు నిర్వహించారు. కార్మికవాడల్లో, పట్టణంలో, గ్రామాల్లో చిన్నా పెద్దా, ఆడామగా తేడా లేకుండా వివిధ వర్గాల ప్రజలు అర్ధరాత్రి వరకు సందడిచేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బస్తీల్లోని చర్చీల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకులు, మునిసిపల్ కోఆప్షన్ సభ్యుడు మడతవెంకట్‌గౌడ్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. పలు చోట్ల జరిగిన కార్యక్రమాల్లోమునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమ, వైస్‌చైర్మన్ బానశ్రీనివాసరావు, కౌన్సిలర్లు ఎర్రోళ్ల తులసిరాంగౌడ్, రవినాయక్, మల్లేష్‌యాదవ్, కమల్‌కోరి, హబీబ్ బేగ్, టీఆర్ఎస్ నాయకులు రాంజి తదితరులు పాల్గొన్నారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ నాయకులు పిల్లి శ్రీనివాసరావు, ఆంతోని, సీహెచ్. రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో కేక్‌కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే. జానీ, నాయకులు చీమల వెంకటేశ్వర్లు, బానోత్‌హరిప్రియ పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ముద్రగడ వంశీ కేక్ కట్ చేశారు. పోలీస్ సీఐ సాదుల సారంగపాణి ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు.

ఇల్లెందుటౌన్: సింగరేణి ఇల్లెందు ఏరియాలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మికులు, ఉద్యోగులు కేకులు కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ, బొల్లం వెంకటేశ్వర్లు, సీహెచ్. లక్ష్మీనారాయ, మేనేజర్లు సాయిప్రసాద్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి, డిసెంబరు1...: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి గ్రామాల్లో యువకులు పురవీధుల్లో కేరింతలు కొడుతూ ఉత్సహంతో సందడిచేస్తూ 12గంటలుకాగానే కేక్‌లు కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కోయగూడెంలో సోమవారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్‌రావు, ఎంపీపీ భూక్యా లక్ష్మీ కేక్‌ను కట్‌చేశారు. టేకులపల్లి సీఐ దోమల రమేష్ గ్రామస్థులు, యువకులతో కలిసి కేక్ కట్‌చేశారు. టీఎస్ పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి,వెంకటేశ్వరరావు(డీవీ), రవి, శ్రీనివాసరావు, ప్రసాద్, రవీందర్, హీరాలాల్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోతీలాల్, బీఎంవీ నిర్మల పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల సందడి



వేడుకల్లో చైర్‌పర్సన్ దంపతులు



కాంగ్రెస్ క్యాలెండర్ల ఆవిష్కరణ



టీడీపీ కార్యాలయంలో..



కాలనీలో కేక్‌కట్ చేస్తున్న మహిళలు

క్రీడలతో మానసిక ఉల్లాసం

● సీఐ సారంగపాణి

బొజ్జాయిగూడెంలో మూడు జిల్లాల వాలీబాల్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న సీఐ

ఇల్లెందురూరల్,జనవరి1: క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని ఇల్లెందు పోలీస్ సీఐ సాదుల సారంగపాణి పేర్కొన్నారు. నూతన సంవత్సర సందర్భంగా మండల పరిధిలోని బొజ్జాయిగూడెం గ్రామంలో సోమవారం మూడు జిల్లాలస్థాయి వాలాబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ సారంగపాణి మాట్లాడుతూ క్రీడలతోనే గ్రామాల మధ్య ఐక్యమత్యం పెంపొందుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ కొమిరెల్లి, టీడీపీ నాయకులు పరుచూరి వెంకటేశ్వర్‌రావు, పెండేకట్ల యాకయ్య, గ్రామస్థులు కొర్స కోటయ్య, చీమల వెంకటేశ్వర్లు, మెట్టెల కృష్ణ, ఆవులగోపి, ముత్తయ్య, బాలకృష్ణ, బద్దం నగేశ్, కొడెం తిరుపతయ్య, సారయ్య, రాఘవులు ఒంగోరి మాధవ్ పాల్గొన్నారు.



క్రీడాకారులతో సీఐ సారంగపాణి

ఉద్యోగాల సాధనకు ఐక్య ఆందోళనలు

● ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ ● ఇల్లెందుకు చేరిన బస్సుయాత్ర

ఇల్లెందుటౌన్,జనవరి1: తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాల సాధన కోసం ఐక్య ఆందోళనలు చేపట్టనున్నట్లు ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ తెలిపారు. ఉద్యోగాల సాధనకోసం చేపట్టిన బస్సుయాత్ర సోమవారం ఇల్లెందులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లక్ష ఉద్యోగాలు ఒకేసారి భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం ఆందోళనలు నిర్వహిస్తే ప్రభుత్వం కేసులు నమోదు చేస్తుందని, ఇలాంటి వాటిపై యువత ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి సీవై. పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కర్నకుమార్, టీవీవీ నాయకుడు సందీప్, ఏఐడీవైఎఫ్ నాయకులు భరత్, సుధాకర్, ఎస్ఎఫ్ఐ నాయకులు కోట రమేష్, పీడీఎస్‌యూ నాయకులు రాము, ఎం. విప్లవ్‌కుమార్, భానుప్రసాద్, హరికృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మిజయ్‌కుమార్

లంబాడాలను తొలగించే వరకూ పోరాటం

● ఏటీఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కబ్బాకుల రవి

ఇల్లెందురూరల్,జనవరి1: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేవరకు ఉద్యమం ఆపేదిలేదని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కబ్బాకుల రవి తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. 1978వ సంవత్సరంలో రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వం 149 జీవో ప్రకారం లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చారని ఆరోపించారు. ఎస్టీ వర్గీకరణతో ఆదివాసులకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ఆదివాసుల పక్షాన పోరాడుతున్న సోయం బాబురావుపై ప్రభుత్వం నిర్బంధాన్ని విధిస్తుందన్నారు. 144సెక్షన్‌తో ఏజెన్సీలో ఆదివాసుల హక్కులకు భంగం కలుగుతుందని పేర్కొన్నారు. లంబాడాలకు ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రాలను, ఏజెన్సీ సర్టిఫికెట్లను రద్దు చేయాలని 4న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో ఆదివాసుల ర్యాలీ, మెమోరాండం ఇవ్వనున్నట్లు తెలిపారు. 17న అన్ని జిల్లా కలెక్టరేట్‌ల కార్యాలయాల ముట్టడి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఐక్యంగా ఆదివాసులంతా ఉద్యమంలో కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్సం అంజయ్య, మోకాళ్ల రాంచందర్, తాటి రామారావు, కుంజ కృష్ణ, చీమల రమేష్‌బాబు, పూనెం బాలరాజు, మెకాళ్ల మోహన్‌రావు, పొడుగు రమాదేవి, పాయం రమేష్, కొడెం కృష్ణయ్య, పూనెం ప్రసాద్, మంకిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మిజయ్‌కుమార్

ఖైదీల సంక్షేమానికి చర్యలు

● 'ఆంధ్రజ్యోతి'తో ఇల్లెందు సబ్‌జైలర్ లక్ష్మణ్‌బాబు



ఇల్లెందుటౌన్, జనవరి 1: ఖైదీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు ఇల్లెందు సబ్‌జైల్ సూపరిండెంట్ కే. లక్ష్మణ్‌బాబు తెలిపారు. ఖైదీల నేరస్వభావం నుంచి మార్చేందుకు శ్రద్ధతీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: ఖైదీల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు?

సబ్‌జైలర్ లక్ష్మణ్‌బాబు: రిమాండ్ ఖైదీలకు వారి సంక్షేమం కోసం యోగా, ధ్యానం, విద్యాదానం, మహాపరివర్తనం వంటి చర్యలను అమలు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: జైలులో ఉన్న సౌకర్యాల గురించి?

సబ్‌జైలర్: జైలుకు వచ్చే ఖైదీలకు ఇళ్లల్లో ఉన్న విధంగానే ఆహార పదార్థాలను అందజేస్తున్నాం. ప్రతిరోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రిభోజనం, రెండుమార్లు టీ సౌకర్యం కల్పిస్తున్నాం. ప్రతి నెలలో మూడవ ఆదివారం మటన్ మిగతా ఆదివారాల్లో చికెన్‌ను అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: విడుదలైన ఖైదీల ఉపాధికి కృషిచేస్తున్నారా?

సబ్‌జైలర్: విడుదలైన ఖైదీలు సమాజంలో ఉన్నతంగా జీవించేందుకు మహాపరివర్తన అనే కార్యక్రమం నిర్వహిస్తున్నాం. దీనిద్వారా ఆసక్తిఉన్న వారికి జైళ్లశాఖ ఆధ్వర్యంలో నడిచే పెట్రోల్ బంకులు, ఇతర కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: జైలులో ఉన్న ఇతర సౌకర్యాలపై?

సబ్‌జైలర్: జైలులో ఆహారంతోపాటు క్యాంటీన్ సౌకర్యం కల్పిస్తున్నాం. నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచి కొనుగోలు చేసుకునేవిధంగా ఏర్పాట్లు చేశాం. ప్రతినెలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పూర్తిస్థాయిలో సిబ్బంది ఉన్నారా?

సబ్‌జైలర్: సబ్‌జైల్‌లో సిబ్బంది పూర్తిస్థాయిలో ఉన్నారు. హెడ్ కానిస్టేబుల్, ఐదుగురు కానిస్టేబుళ్లు, క్లర్క్‌తోపాటు సివిల్ పోలీసులు ఐదుగురు ప్రతిరోజు విధులు నిర్వహిస్తారు.